ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 27 అక్టోబర్ 2025 | 16 పేజీలు



రెచ్చిపోతున్న ఆంధ్ర ఫైనాన్స్

8లో

# మాఫియా..

## కోట్లల్లో చీకటి దందా.. మౌన ముద్రలో అధికారులు..



**ఇల్లందు టౌన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన కొంతమంది రాక్షసుల్లాంటి ఫైనాన్స్ నిర్వాహకులు ఇక్కడి ప్రాంత ప్రజలు, రైతులు, చిరు వ్యాపారులు, ఇతర వర్గాల ఆర్థిక అవసరాలను ఆసరా చేసుకుని ఇల్లీగల్ ఫైనాన్స్ దందాను కొనసాగిస్తున్నారు. ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే ఈ చీకటి వ్యాపారం సాగుతోంది.

## ప్రైవేట్ ఆస్పత్రులపై కొరవడిన

# నిఘా..

ఆర్ఎంపిలకు 60 శాతం పర్సంటేజ్



- టెస్టుల పేరుతో మరింత గుంజుడు
- ఆస్పత్రిలో బోర్డుపై ఒక రేటు
- వసూళ్లలో మరో రేటు
- ప్రజల జేబులకు చిల్లులు పట్టించుకోని
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ
- జిల్లా కేంద్రంలో ప్రైవేట్ హాస్పిటల్‌పై నిఘా కొరవడింది

2లో

కొన్ని ప్రైవేట్ ఆస్పత్రిలో యాజమాన్యం ధనార్జనే లక్ష్యంగా చేసుకుని డబ్బులు దండుకుంటున్నారు. కొన్ని ప్రైవేట్ హాస్పిటల్ లు సైతం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆర్.ఎం.పి లతో బహిరంగ రహస్యంగా ఒప్పందం చేసుకొని వారికి 60 శాతం కమిషన్లు ముట్ట చెబుతున్నారు. ఇది ఇలా ఉండగా ఆస్పత్రిలో ఉన్న ల్యాబ్ లలో టెస్టుల పేరుతో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ ప్రజల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా కేంద్రంలో ఇంత తతంగం నడుస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిఘా పెట్టకపోవడం గమనార్హం.

ఖమ్మం వైద్యభాగం అక్టోబర్ 26 (ప్రభాత వార్త)

## చిన్నతప్పిదం.. పెను ప్రమాదాలకు

# దారి..

- బయటపడుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ అరాచకాలు
- అనుమతులు లేకపోయినా దర్జాగా రోడ్లపై తిరుగుతున్న వైనం
- పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు
- ప్రయాణికుల ప్రాణాలు గాల్లో దీపాలేనా
- ప్రమాదాలు జరగకముందే జాగ్రత్త పడండి

2లో




కొత్తగూడెం, ప్రభాతవార్త: ఎన్నో ఆశలు... ఎన్నో కోరికలు... తమ బంధువులు స్నేహితులు కుటుంబ సభ్యులను కలుసుకోవడానికి వెళ్తున్నామని ఉత్సాహం... అదేవిధంగా తమ వర్క్ సంబంధించిన పనులు ఏ విధంగా చేసుకోవాలో సకాలంలో చేరుకోవాలని ఎన్నో ఆలోచనలతో ప్రయాణిస్తున్న వారి ప్రాణాలు గాల్లో దీపాలేనా అంటూ ఇటీవల జరిగిన బస్సు ప్రమాద సంఘటన ను ప్రజలు చర్చించుకుంటున్నారు

- స్కూల్ బస్సుల్లో భద్రత ఎంత
- మితిమీరిన వేగం
- నో ఫైర్ సేఫ్టీ
- బస్సుల్లో మోతాదుకు మించి విద్యార్థుల ప్రయాణం
- టైమ్‌కు స్కూలుకు వెళ్లాలన్న యోచనలో అతివేగం
- పొంచి ఉన్న ప్రమాదం

2లో

## నిబంధనలకు

# పాతర




**ఖమ్మం అక్టోబర్ 26:** ప్రైవేట్ విద్యాసంస్థల స్కూల్ బస్సులు మితిమీరిన వేగంతో ప్రయాణిస్తున్నాయి. సమయానికి గమ్యం చేరాలన్న యోచనలో ప్రైవేటు స్కూళ్లు, జూనియర్ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన బస్సులు రయ్ రైమంటూ మితిమీరిన వేగంతో రోడ్లపై పరుగులు తీస్తున్నాయి. శిథిలావస్థకు చేరుకున్న బస్సులు స్కూల్ యాజమాన్యం మోతాదుకు మించి విద్యార్థులను ఎక్కిస్తున్నారు. దాదాపు 30 కిలోమీటర్ల దూరం నుంచి విద్యార్థులను విద్యాసంస్థలకు తరలిస్తున్నారు. స్కూల్ సమయానికి బస్సు రావాలన్న యోచనలో ట్రాఫిక్ అధికంగా ఉన్న ప్రాంతాలలో సైతం విచ్చల విడిగా ఈ బస్సులు గల్లీ గల్లీనా విచ్చలవిడిగా నడుస్తున్నాయి.

# ప్రైవేట్ ఆస్పత్రులపై కొరవడిన నిఘా

**ఆర్ఎంపిలకు 60 శాతం పర్సంటేజ్**

**టెస్టుల పేరుతో మరింత గుంజుడు**

**ఆస్పత్రిలో బోర్డుపై ఒక రేటు వసూళ్లలో మరో రేటు**

**ప్రజల జేబులకు చిల్లులు పట్టించుకోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ**

**జిల్లా కేంద్రంలో ప్రైవేట్ హాస్పిటల్ పై నిఘా కొరవడింది.**

కొన్ని ప్రైవేట్ ఆస్పత్రిలో యాజమాన్యం ధనార్జనే లక్ష్యంగా చేసుకుని డబ్బులు దండుకుంటున్నారు. కొన్ని ప్రైవేట్ హాస్పిటల్ లు సైతం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆర్.ఎం.పి లతో బహిరంగ రహస్యంగా ఒప్పందం చేసుకొని వారికి 60 శాతం కమిషన్లు ముట్ట చెబుతున్నారు. ఇది ఇలా ఉండగా ఆస్పత్రిలో ఉన్న ల్యాబ్ లలో టెస్టుల పేరుతో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ ప్రజల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా కేంద్రంలో ఇంత తథంగం నడుస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిఘా పెట్టకపోవడం గమనార్హం.

**ఖమ్మం వైద్యభాగం అక్టోబర్ 26 (ప్రభాత వార్త)**

తెలంగాణ రాష్ట్రం లో వైద్య రంగం లో భాగ్యనగరం తరువాత రాష్ట్రం లో ఖమ్మం జిల్లా లో అత్యధిక ప్రైవేట్ ఆస్పత్రులు ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో ట్రైబల్ ఏరియా ఎక్కువగా ఉండటంతో పేద మధ్యతరగతి ఆదివాసీలను లక్ష్యంగా చేసుకొని ఆర్ ఎంపీల ద్వారా ప్రైవేట్ ఆస్పత్రులు తమ వ్యాపారాన్ని మూడు పువ్వుల ఆరుకాయలుగా కొనసాగిస్తున్నారు. కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు రోగులను ఆకర్షించేందుకు మండలం, గ్రామాలలో పెద్ద పెద్ద బోర్డులు ఏర్పాటు చేసి తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటున్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో పిఆర్వోల ద్వారా గ్రామాలలో ఉన్న ఆర్ఎంపీలకు అధిక మొత్తంలో పర్సంటేజీలు అందిస్తూ పేద ప్రజల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నారు. అదేవిధంగా ఆస్పత్రుల ల్యాబ్లో వివిధ పరీక్షల పేరిట వేలాది రూపాయలు దండుకుంటున్నారు. ఒక ఆసుపత్రికి ఆర్ఎంపీ ద్వారా బాధితులు వస్తే బిల్లు వేసి దాంట్లో నుండి 60!! ఆర్ఎంపీలకు ఇవ్వడం, టెస్టుల్లో కూడా పర్సంటేజ్లు ఇవ్వడం గమనార్హం. ఆర్ఎంపీలకు ఒక ఆస్పత్రి 40 శాతం,మరో ఆసుపత్రి 50 శాతం కమిషన్లు ఇవ్వడంతో ఎవరు ఎక్కువ పర్సంటేజ్ కమిషన్ ఇస్తారో వారి ఆసుపత్రులకే బాధితులను పంపడం విశేషం. ఇంత దందా నడుస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇటీవల జమీబండ రోడ్లో ఉన్న ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఒక బాధితురాలు తలనొప్పి సమస్యతో రాగా వారికి ఎం.ఆర్.ఐ బ్రెయిన్ స్కానింగ్ ఏంజియో తో పాటు ఇతర టెస్టులు నిర్వహించి వారి వద్ద నుండి రూ. 14000 ముక్కు పిండి మరీ వసూలు చేశారు. అసలు ఎంఆర్ఐ స్కానింగ్ 4500 నుండి 5000/ ఉంటుందని బ్రెయిన్ స్కానింగ్ విత్ ఎన్జీవో రూ. 6500 ఉంటుందని ఆసుపత్రికి టెస్టుల వచ్చిన కొంతమంది బాదితులు ప్రభాతవార్త దృష్టికి తీసుకొచ్చారు. ఇది ఇలా ఉండగా కొన్ని ప్రైవేట్ హాస్పిటల్ లో ఆర్.ఎం.పి ల ద్వారా వచ్చిన బాధితులను భయభ్రాంతులకు గురి చేసి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. కొంత మంది డాక్టర్లు సొంతంగా ఆస్పత్రి నిర్మించి ఆర్ఎంపి వ్యవస్థను దగ్గరకు రానికుండా మెరుగైన వైద్యం అందిస్తున్నప్పటికి కొన్ని మల్టీ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ పేరుతో ఆసుపత్రిలో నిర్మించి ఆర్ఎంపీల సహాయ సహకారాలతో మీకింత మాకింత అని ధరలు నిర్ణయించి ప్రజలను జలగలలాగా పట్టిపీడిస్తున్నారు. జిల్లా కలెక్టర్ పలుమార్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తో సమీక్షలు నిర్వహించినప్పటికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నిరక్ష్య ధోరణి వ్యవహరించడంతో ప్రైవేటు ఆసుపత్రుల వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా విరాజల్లుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. పేద మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి నమ్ముకుని వస్తుంటే అక్కడ పని చేస్తున్న ఔట్సోర్స్ సిబ్బంది మాత్రం కమిషన్ కక్కుర్తి పడి ప్రైవేట్ బాట పట్టిస్తున్నారు. ఇదే అదునుగా చేసుకొని కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు అవసరం లేకున్నా స్కానింగ్, వివిధ టెస్టులు పేరుతో డబ్బులు దండుకుంటున్నారని బాధితులు బహిరంగంగానే ముక్తకంఠంతో ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఆసుపత్రులపై చర్య తీసుకోవాలని ప్రజల కోరుకుంటున్నారు. ప్రభుత్వ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిమ్మకు నీలెత్తినట్టు వ్యవహరించడం తోనే ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల మీద నమ్మకం కోల్పోతున్నామని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రభుత్వ ఆస్పత్రి పై ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# నిబంధనలకు పాతర

మొదటిపేజీ తరువాయి

**నిబంధనలకు తూట్లు :**

ఆర్టీఏ నిబంధనలను తుంగలో తొక్కి కొందరు ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వాహ కులు తమ బస్సులను విచ్చలవిడిగా రోడ్లపై తిప్పుతున్నారు. దశాబ్దాల క్రితం కొనుగోలు చేసిన బస్సులపై ఆర్టీఏ అధికారులు తనిఖీలు చేయకుండా పైరవీలకు భయపడి పైసలకు కక్కుర్తి పడి గుట్టుచప్పుడుగా పర్మిట్లు ఇస్తూ విద్యార్థుల ప్రాణాలను గాలిలో పెడుతున్నా రు. శిథిలావస్థకు చేరిన బస్సులపై కొరడా దులిపించాల్సిన అధికారులు అటువంటి చర్యలు తీసుకున్న దాఖలా లు కనిపించడం లేదు. రాష్ట్రంలో తరచు జరుగుతున్న బస్సు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు ఏ జిల్లాకు ఆ జిల్లాగా ప్రవేట్ విద్యాసంస్థల బస్సులు నిర్వహణపై తక్షణమే కొరడా జుపించాల్సిన అవసరం ఉంది. కానీ మామూళ్ల మత్తులో తలొగ్గిన అధికార యంత్రాంగం ఇష్ట రీతిన పర్మిషన్లు ఇస్తూ డొక్కు బస్సులను రోడ్లెక్కిస్తున్నారు. బస్సులలో కనీసం ఫైర్ సేఫ్టీ గ్యాస్ బండలు కూడా కనిపించడం లేదు. సీట్ల పరిమితికి మించి విద్యార్థులను బస్సు ఎక్కిస్తున్నారు.

ఒక రూటులో బస్సు వెళ్ళినప్పుడు విద్యార్థులు అధికంగా ఉన్నప్పుడు ఒక్క బస్సులోనే ఎక్కువ మంది విద్యార్థులను పరిమితికి మించి తరలిస్తున్నారు. డోర్లు, కిటికీలు, సీట్లు సక్రమంగా ఉండవు. ఎక్కడపడితే అక్కడ బస్సులు ఆపుతూ ఉండటంతో ముందు వెళ్లే వాహనాలకు వెనకాల వచ్చే వాహనాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. వీటికి తోడు సమయానికి విద్యాసంస్థలకు చేరుకోవాలని మితిమీరిన వేగంతో రోడ్లపై బస్సులు ప్రయాణం చేస్తున్నాయి. వీటిని అడ్డుకోవాల్సిన అధికారులు ఎక్కడ కూడా బస్సులను ఆపి వాటిపై కఠిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

**విచ్చలవిడిగా ఫీజుల వసూళ్లు :**

విద్యార్థుల నుంచి విచ్చలవిడిగా నియంత్రణ లేకుండా స్కూల్ బస్సుల ఫీజులు పెంచుతున్నారు. ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థులను వాటి తల్లిదండ్రులను ఫీజులు కట్టాలంటూ బెదిరింపులకు దిగుతున్నారు. సకాలంలో ప్రజల కట్టకుంటే బస్సు ఎక్కేది లేదంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. కానీ బస్సు భద్రత ప్రమాణాలపై కనీసం దృష్టి పెట్టడం లేదు. ఇష్టానుసారంగా రోడ్లపై బస్సులు తిప్పుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా రోడ్ల భద్రత అంశాలను పరిగణంలోకి తీసుకోకుండా అవకాశం దొరికిన అధికారులను మేనేజ్ చేస్తూ కాలం వెల్లదిస్తున్నారు. సంవత్సరం గడిచేలోగా బస్సుల ఫిట్నెస్ పై ఎప్పటికప్పుడు ఆర్టీఏ అధికారుల నుంచి పర్మిషన్లు తీసుకోవాల్సి ఉండగా పాత పర్మిషన్ల పైనే బస్సులు తిప్పుతున్నారు కానీ వాటి భద్రత ప్రమాణాలను నాణ్యతను పరిశీలించడం లేదు. డ్రైవర్లు ఎప్పటికప్పుడు మారుతున్నారు అవసరం వచ్చినప్పుడు కొత్త వారిని రంగంలోకి దింపి తమ అవసరాలను తీర్చుకునేందుకు శిథిలావస్థకు చేరిన బస్సులను రోడ్లపై తిప్పుతున్నారు. ఫీజులు వసూళ్లలో ఉన్న శ్రద్ధ కనీసం బస్సు భద్రతపై దృష్టి పెట్టకపోవడం పలు విమర్శలకు తావిస్తున్నాయి. ఏదైనా ఒక రోజు జరగడానికి ఘటన జరిగితే విద్యార్థుల ప్రాణాలకు బాధ్యులు ఎవరు అనే అంశాన్ని గుర్తించుకోవడం మర్చిపోతున్నారు. అధికారులు, రాజకీయ నాయకులు, తమ పలుకుబడిని ఉపయోగించుకొని కొందరు ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులు తమ బస్సులను రోడ్లెక్కిస్తున్నారు. దాదాపు 30 కిలోమీటర్ల దూరం నుంచి ఈ బస్సులు మితిమీరిన వేగంతో ప్రయాణాలు కొనసాగిస్తున్నారు.

ఖమ్మంలో ట్రాఫిక్ తీవ్ర స్థాయిలో ఉన్నప్పటికీ సందులలో, గొందులలో ఎక్కడపడితే అక్కడ బస్సులు ఆపడం తీవ్ర అంతరాయం కలిగించటం కీలకమైన ఉదయం సాయంత్రం సమయాలలో బస్సుల రవాణా వల్ల ఇతర వాహనదారులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతున్నా యని వాహన దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మలుపుల వద్ద బస్సు తిరగనప్పుడు వెనుకకు రివర్స్ చేసే సందర్భంలో ఇతర వాహనాలను పట్టించుకోవడంలేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులు బస్సు దిగిన సమయంలో రోడ్డు దాటేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కనీసం ఆయా విద్యార్థులను సేఫ్టీగా రోడ్డు అవతలకు దాటించే చర్యలు తీసుకోవడం లేదు. ఫీజుల వసూళ్లపై ఉన్నా విద్యార్థుల ప్రయాణం పై దృష్టి పెట్టకపోవడం భద్రత ప్రమాణాలపై ఆందోళన కలిగిస్తున్నాయి.

**ప్రవేట్ విద్యాసంస్థల బస్సులపై కొరడా జులిపించాల్సిందే :**

విద్యా సంవత్సరం జూన్ జూలైలో ప్రారంభం అయ్యే సందర్భంలో ఒకటి రెండు సందర్భాల్లో మినహా మిగతా సమయాల లో అధికారులు తనిఖీలు చేసిన సందర్భాలు కనిపించడం లేదు. బస్సులకు పర్మిషన్ ఉందా లేదా అనే అంశానే కాకుండా బస్సుల కండిషన్ వాటి తీరు ప్రామాణికంగా తీసుకోవా ల్సిన అవసరం ఎంతైనా ఉంది. కనీసం బస్సుల టైర్లు కూడా సక్రమంగా లేవు.

కొందరు డ్రైవర్లు తప్ప తాగి బస్సులు నడుపుతున్నట్లు విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బస్సులో ఆపే సమయంలో స్టాప్ వద్ద బస్సు ఆపకుండా వేగంగానే వెళుతుందని అదే సమయంలో బస్సు ఎక్కాలంటే తీవ్రభయంతో బస్సు ఎక్కాల్సి వస్తుందని, బస్సు సమయంలో కూడా సక్రమంగా బస్సు ఆపకుండా స్లోగా వెళుతుండగానే బస్సును దిగాలని సహాయకులు సూచించడం ఆందోళన కల్పించే అంశం. స్కూల్ వద్ద పిల్లలు బస్సు ఎక్క సందర్భంలో బస్సు వెనకాల ఉన్న విద్యార్థులను గమనించకుండా వారిపై బస్సు వెళ్లి అనేకమంది మృతి చెందిన సంఘటనలు కూడా గతంలో వెలుగులోకి వచ్చాయి. విద్యార్థుల పై దృష్టి పెట్టకుండా సకాలంలో బస్సును గమ్యానికి చేరాలి అనే ధోరణితో విచ్చలవిడిగా బస్సులు నడిపితే జరిగే పరిణామాలకు బాధ్యత ఎవరు వహించాలి. అటువంటి వారిపై తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగానే కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రైవేటు విద్యాసంస్థల బస్సులపై దృష్టి కేంద్రీకరించి భవిష్యత్తులో ఎటువంటి నష్టం జరగకుండా ఉండేందుకు ముందస్తుగా చర్యలు తీసుకొని కొరడా జులిపించి, కేసులు నమోదు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## చిన్నతప్పిదం..

# పెను ప్రమాదాలకు దారి..

**బయటపడుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ అరాచకాలు**

**అనుమతులు లేకపోయినా దర్జాగా రోడ్లపై తిరుగుతున్న వైనం**

**పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు**

**ప్రయాణికుల ప్రాణాలు గాల్లో దీపాలేనా**

**ప్రమాదాలు జరగకముందే జాగ్రత్త పడండి**

**కొత్తగూడెం, అక్టోబర్ 26 ప్రభాతవార్త:** ఎన్నో ఆశలు... ఎన్నో కోరికలు... తమ బంధువులు స్నేహితులు కుటుంబ సభ్యులను కలుసుకోవడానికి వెళ్తున్నామని ఉత్సాహం... అదేవిధంగా తమ వర్కు సంబంధించిన పనులు ఏ విధంగా చేసుకోవాలో సకాలంలో చేరుకోవాలని ఎన్నో ఆలోచనలతో ప్రయాణిస్తున్న వారి ప్రాణాలు గాల్లో దీపాలేనా అంటూ ఇటీవల జరిగిన బస్సు ప్రమాద సంఘటన ను ప్రజలు చర్చించుకుంటున్నారు ఆర్టీసీ బస్సులు సౌకర్యవంతంగా ఉండవేమో అనుకొని ప్రైవేట్ ట్రావెల్స్ లో అయితే అన్ని రకాలుగా తమకు అనుకూలంగా ఉంటుందని ఒక లగ్జరీ ఫీల్ వస్తుందని వేల రూపాయలతో టికెట్లు బుక్ చేసుకుని బస్సు ఎక్కితే గమ్యస్థానాలు చేరేంతవరకు తమ ప్రాణాలు అరచేతిలో పట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి అని స్థానికులు వాపోతున్నారు బస్సులకు సంబంధించి ఫిట్నెస్ లేకపోయినా పాత బస్సులకు పైపై మెరుగులు దిద్ది కొత్త వాటిలా తయారుచేసి సిటింగ్ కోసం పర్మిషన్ తీసుకొని వాటిని స్లిప్పర్ గా మార్చి ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ పై సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకోవాలంటూ జిల్లా వాసులు కోరుకుంటున్నారు.

**చిన్నతప్పిదం పెను ప్రమాదానికి దారి...**

ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు బస్సులకు సంబంధించి ఫిట్నెస్ సరిగా లేకపోయినా అధికారులకు ఎంతో కొంత ముట్ట చెప్తే చాలు తమకు ఎలాంటి ఢోకా ఉండదని భావించి చిన్న తప్పిదం చేస్తున్నారు. అధికారుల సైతం తమకి ఏమి పట్టదు అన్నట్లు లంచాలకు అలవాటు పడి అన్ని అర్హతలు ఉన్నాయా.. లేదా.. అని పరిశీలించకుండానే ప్రైవేట్ ట్రావెల్ బస్సులకు అనుమతులు ఇచ్చేస్తుండడంతో వారు చేసిన తప్పిదాలు ఇప్పుడు పెను ప్రమాదాలకు దారితీస్తోంది. ప్రైవేట్ ట్రావెల్ బస్సులు రెండువేల కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత కచ్చితంగా సర్వీస్ చేయించాల్సి ఉంటుంది అయితే ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ఇవేమీ చేయించకుండానే రోడ్లపై తిప్పేస్తున్నారు ఒకసారి కొత్తగూడెం నుంచి హైదరాబాద్, విశాఖపట్నం వెళ్లే ప్రైవేట్ ట్రావెల్ బస్సులో పరిస్థితిని చూస్తే అధికారుల తీరేంటో ఇట్టే అర్థమవుతుందని జిల్లా ప్రజల ఆరోపిస్తున్నారు. ఆ బస్సుల పరిస్థితి చాలా అధ్వానంగా ఉంటుందని కనీసం సంబంధిత అధికారులు ఇలాంటి అసౌకర్యాలు కలిగినటువంటి పనుల విషయంలో ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ ధ్వజమెత్తుతున్నారు.

**పట్టించుకోని అధికారులు...**

జిల్లాలో కొత్తగూడెం భద్రాచలం మణుగూరు తదితర ప్రాంతాల నుండి ప్రైవేట్ ట్రావెల్ బస్సులు రాష్ట్ర రాజధానితో పాటు ఇతర రాష్ట్రాలకు ప్రయాణికులను తీసుకెళ్తున్నారు అయితే సంబంధిత అధికారులు ఈ ప్రైవేట్ ట్రావెల్ బస్సులను ఒకసారైనా తనిఖీ చేసి ఉంటారా... అని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆంధ్రకు చెందిన కొన్ని ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ఒకే నెంబర్ ప్లేట్ తో రెండు తెలుగు రాష్ట్రాల్లో దర్జాగా సంచరిస్తున్నట్లు తెలుస్తోంది. కొంతమంది ప్రైవేట్ ట్రావెల్ బస్సుల యజమానులు సిటింగ్ బస్సు కోసం రిజిస్ట్రేషన్ చేయించుకుని వాటిని స్లిప్పర్ గా మార్చుకుంటున్నట్లు తెలుస్తోంది. సంబంధిత అధికారులు కు సదరు నిర్వాహకులు నెలనెలా ముడుపులు ఇస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. వేరే ప్రాంతాల్లో బస్సులకు సంబంధించి అల్ట్రేషన్ తో పాటు ఫిట్నెస్ చేయించుకుని ఇక్కడ దర్జాగా తిప్పేస్తున్నట్లు తెలుస్తోంది. సదరు యజమానులు నియమ నిబంధనలు పాటించకుండానే దర్జాగా తిరుగుతున్న ప్రైవేటు ట్రావెల్ బస్సులను గుర్తించి ప్రయాణికుల ప్రాణాలు ఎలాంటి ముప్పు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా వాసులు కోరుకుంటున్నారు.

**ప్రమాదాలు జరగకముందే జాగ్రత్త పడండి**


ఇటీవల కర్నూల్ లో జరిగిన బస్సు ప్రమాద సంఘటన గురించి తెలిసిన వారంతా ప్రైవేట్ ట్రావెల్ బస్సు లేక్కాలంటే భయాందోళన చెందుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలను భయాందోళనకు గురిచేసిన ఈ సంఘటన మరల పునరావృతం కాకుండా ఉండేందుకు సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికైనా అప్రమత్తం కావాలంటూ ప్రజలు ప్రయాణికులు వేడుకుంటున్నారు. సంబంధిత ప్రైవేట్ ట్రావెల్ బస్సులను నడిపే డ్రైవర్లు కనీస నీయమ నిబంధనలు పాటిస్తున్నారా లేదా వారికి లైసెన్ సు డ్రైవింగ్ చేసే అర్హత ఉందా లేదా ప్రైవేట్ ట్రావెల్ బస్సులో పాటిస్తున్నారా లేదా అని కచ్చితంగా పరిశీలించిన తర్వాతనే అవి రోడ్ల పైన తిరిగి అనుమతులు ఇవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# రైతులపై నకిలీ సీడ్ మొక్కజొన్న కంపెనీలు వల..?

## ప్రకటనలకే పరిమితమైన వ్యవసాయ అధికారులు..? కనబడని క్షేత్రస్థాయి నిఘా. రైతులను బురిడి కొట్టిస్తున్న కేటుగాళ్ళు..? మండలంలో గత ఏడాది వందల ఎకరాల్లో నష్టపోయిన రైతులు.

*!కొణిజర్ల అక్టోబర్ 26 ప్రభాత వార్త*

:దేశంలో వ్యవసాయం అనేది ఋుతుపావనాల జూదం అనే నానుడి నిజమే ఐనా,దేశానికి అన్నం పెట్టే రైతన్నలు మాత్రం వ్యాపారుల్లా లాభ నష్టాల బేరీజు వేసుకోకుండా పొట్ట కూటి కోసం ఆరుగాలం తమ కష్టార్జితాన్ని చెమట రూపంలో దారపోసి వ్యవసాయం చేసినా ఆశించిన మేర పంట దిగుబడి రాక, పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేక నిరంతరం అప్పుల ఊబిలో కూరుకుపోతూ కూడా నిర్వీగ్నమైన కృషితో పంటలు పండిస్తూ కూడా ప్రజల ఆకలి తీర్చుడంలో రైతన్నల పాత్ర వెలకట్టలేనిదే ఐనా వారి జీవనం మాత్రం నిత్యం ఆకలి కేకల ముళ్ళు పళ్లకి అనడంలో సందేహం లేదనేది వాస్తవం. కారణం అదే రైతులు తమ పంట పొలాల్లో వేసే గింజలు నుండి వేసే ఎరువులు, కొట్టే మందులు చివరికి పండించిన పంటను కొనే దలారీ వరకు అందరూ నకిలీ కంపెనీలై అందిన కాడికి యమ దర్జాగా దోచుకుటూ రైతులతో జూదం ఆడుతున్నారు, ఇలా వారి ఉచ్చులో పడుతూ



చస్తూ బ్రతుకీడస్తున్న దుస్థితి వర్ణనా తీతం.దానికి తోడు ఈ సంవత్సరం కురిసిన అధిక వర్షాలకు పెసర, ప్రత్తి పంటలు పూర్తి స్థాయిలో తుడిచిపెట్టుకొని పోయిన దుర్భరం రైతులకు కన్నీరే మిగిల్చింది. ఆలా వెంటాడిన వర్షాలు కాస్త తగ్గుముఖం పట్టడంతో ఇక వారి ఆశలు మొక్కజొన్నపైనే పెట్టుకొని,ఆ దిశగా రైతులు సన్నద్ధమోతూ,ఉండడమే కాక కొన్ని చోట్ల విత్తనాలు పెట్టడం కూడా ప్రారంభించినారు. ఇదే అదునుగా భావించిన కొందరు నకిలీ సీడ్ మొక్కజొన్న కంపెనీల కేటుగాళ్ళు ఆర్గనైజర్లు, ఏజెంట్లు,పేరుతో గ్రామాల్లో చొరబడి ముందే కొంత డబ్బులు,బాండ్ ఇస్తాం, మంచి దిగుబడి,తక్కువ పంటకాలం అనే మాయ మాటలతో వలవేసి, నమ్మబుచ్చుతూ రైతులకు .. విత్తులోనే కుచ్చు టోపీ పెట్టాలనే ధోరణిలో తిరుగుతున్నారన్న అనుమానం లేకపోగా, ఇట్టి విషయమై సంబందిత వ్యవసాయ అధికారుల నిఘా లోపించిందనే విమర్శకి తోడు ఇక ఏ కంపెనీ సీడ్ మొక్కజొన్న నిజం, నఖిలీ అనే సందిగ్ధంలో పడి రైతులు తల మునకలౌతున్న పరిస్థితి నేడు దాపరించింది . ఇలానే గత ఏడాది కూడా కొందరు నఖిలీ మొక్కజొన్న కంపెనీల కేటుగాళ్ల ఉచ్చులో పడి ఒక్క కొణిజర్ల మండలంలోనే సుమారు ఐదారు వందల ఎకరాల్లో పంట నష్టపోయి, నేటికి పరిహారం కోసం బురిడీ కొట్టిన కంపెనీల ఆర్గనైజర్లు, ఏజెంట్ల చుట్టూ ప్రదక్షి ణలు చేస్తూనే ఉన్నారనేది దురదృష్టకరమైన వాస్తవం గొచరిస్తూనే ఉంది. ఇటువంటి నకిలీ మొక్కజొన్న కంపెనీలను రైతుల వద్దకు చేరకుండా అడ్డుకట్ట వేసే భాద్యత సంబంధిత వ్యవసాయ అధికారులపై ఉన్నా.. వారు క్షేత్రస్థాయిలో గ్రామాల్లోని రైతుల వద్దకు వెళ్లి ప్రభుత్వం గుర్తించిన సీడ్ ఇతర మొక్కజొన్న కంపెనీల విత్తనాలు ఏవేంటనే మంచి చెడు వివరాలను రైతులకు తెలిపేలా అవగాహన సదస్సులు కొంతవరకు పెట్టి రైతులెవరు బాండు లేకుండా సీడ్ మొక్కజొన్న వేయవద్దు చెప్తూ అని పత్రికా ప్రకటనలు ఇస్తున్నా కూడా ఇలా గుట్టు చప్పుడు కాకుండా నకిలీ సీడ్ మొక్కజొన్న విత్తనాలు ఆయా కంపెనీల పేరుతో రాష్ట్రాలు, జిల్లాలు దాటి గ్రామాలకు చేరుతుండడం వంటి గత అనుభవాలు, నేటికీ నిత్య కృతాలుగా వెంటాడుతుండడానికి ప్రధాన కారణం సంబంధిత వ్యవసాయ అధికారుల నిఘా వైఫల్యంమే కారణం అని ప్రజలు విమర్శిస్తున్నారు.ఇకనైనా ఇట్టి నకిలీ మొక్కజొన్న కంపెనీల కేటుగాళ్లకు అడ్డుకట్ట వేసి నాణ్యమైన మొక్కజొన్న విత్తనాలు వేసుకునేలా అవగాహన కల్పించి ఆదుకోవాలని రైతులు వేడుకొంటున్నారు.




## సిఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకట ప్రసాద్

*వైరా అక్టోబర్ 26 (ప్రభాత వార్త)*



వైరా పోలీస్ స్టేషన్లో సిఐగా విధులు నిర్వహిస్తున్నటువంటి ఎన్, సాగర్ బదిలీపై కారేపల్లి స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఆ స్థానంలో నూతన సిఐ గా ఖమ్మం ఇంటిలిజెన్సీ ఆఫీసులో విధులు నిర్వహించినటువంటి. వై వెంకట్ ప్రసాద్ వైరా నూతన సిఐగా ఆదివారం అధికారకంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎటువంటి ఆటంకం కలిగించకుండా ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి...

*సత్తుపల్లి అక్టోబర్ 26 ప్రభాత వా*



రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన సత్తుపల్లి పట్టణ శివారు లో ఆదివారం చోటు చేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారంసత్తుపల్లి మండలం తాళ్లమడ సమీపంలో స్కూటీ మీద వెళుతున్న మహిళ కుక్కలను తప్పించబోయి ప్రమాదానికి గురైంది. గంగారం నుంచి సత్తుపల్లి వైపు వస్తున్న మోరంపూడి స్వర్ణలత 55 సంవత్స రాలు( పోస్ట్ ఆఫీస్ రోడ్ లో నివాసం ఉంటున్నారు ) అకస్మాత్తుగా కుక్కలు అడ్డురావడంతో స్కూటీ రోడ్డు దిగి అదుపుతప్పి లారీ కిందకు దూసుకెళ్లింది వెనుక వైపు నుంచి.. లారీ బంపర్ తలిగి అక్కడికక్కడే మహిళ మృతి చెందింది. సమాచారం అందుకున్న సత్తుపల్లి 108 సిబ్బంది ఈ ఎం టి గొల్లమండల కృష్ణ, పైలట్ రాజుల పాటి. రాధాకృష్ణ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని వైద్య పరీక్షలు నిర్వహించారు అప్పటికేమహిళచనిపోయింది. పూర్తిగా లారీలో ఇరుక్కుపోయిన మహిళను సత్తుపల్లి 108 సిబ్బంది చాకచక్యంగా బయటకు తీశారు. సకాలంలో స్పందించిన 108 సిబ్బంది పలువురు అభినందించారు. 108 వాహనంలో ఉన్న బోల్ట్ కట్టర్ రేంచి లు, అధునాతన టూల్స్ ఉపయోగించి లారీ కింద ఇరుక్కుపోయిన మహిళను తీసిన విధానం చూసి. 108 సర్వీస్ జిల్లా మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్ ని, నిరంతర పర్యవేక్షణ చేస్తున్న ప్రోగ్రామ్ మేనేజర్ పాటి.శివకుమార్ ల ని పలువురు అభినందించారు.

## నేడు మద్దులపల్లి లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

*కామేపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రా మంలో సోమవారం ఉదయం 9 గంటల కు క్రిస్టియన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా హెల్త్ క్యాంపు ను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ప్రారంభిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి ఆదివారం తెలిపారు.మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు,అనుబం ధ సంఘాల నాయకు లు, మహిళా నాయ కులు,మద్దులపల్లి గ్రామ కాంగ్రెస్ నాయ కులు, గ్రామ స్తులు అధిక సంఖ్యలో పాల్గొ ని విజయవంతం చేయాలని కోరారు.హెల్త్ క్యాంప్ ను ప్రజలు, రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విశ్రాంత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

**మహబూబాబాద్ టౌన్,అక్టోబర్26,ప్రభాతవార్త:**

విశ్రాంత ఉద్యోగ ఉపాధ్యాయులకు బకాయిలను చెల్లించి న్యాయం చేయాలని విశ్రాంత ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, గౌరవ అధ్యక్షులు సంకా బద్రినారాయణ, గుగులోతు కిషన్‌నాయక్, సోమ గోవర్ధన్‌లు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్‌కు సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 18నెలలుగా విశ్రాంత ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు బకాయిలు అందజేయకపోవడంతో కుటుంబ అవసరాలు తీర్చుకోలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆర్థికపరమైన ఒత్తిడితో ఇప్పటి వరకు 27మంది ఉద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ఇప్పటికైనా పెండింగ్




బకాయిలను సత్వరమే చెల్లించాలని డిమాండ్ చేశారు. విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని రామచంద్రునాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, మురళీధరస్వామి, యోగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, నిరంజన్‌రెడ్డి, పద్మావతి, ఉమాదేవి, యేసురత్నం, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## పాడే మోసిన మూల మధుకర్‌రెడ్డి



**బయ్యారం,అక్టోబర్26,ప్రభాతవార్త:**

మండలంలోని రామంద్రాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ కోటి హైద్రాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, బయ్యారం మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మూల మధుకర్‌రెడ్డి రామచంద్రాపురం గ్రామానికి చేరుకొని కోటి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కోటి అంత్యక్రియల్లో మధుకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాసమల్ల నాగేశ్వర్‌రావులు పాడె మోసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని దశాబ్ధాలుగా గ్రామ, మండలస్థాయి రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని, బానోత్ కోటి అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు.

## మండల అధ్యక్షుని కుటుంబానికి ప్రభుత్వ విప్ పరామర్శ

**చిన్నగూడూరు,అక్టోబర్26,ప్రభాతవార్త:**



చిన్నగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు సతీమణి ఇటీవల అనారోగ్యంతో మరణించింది. ఆదివారం డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మారబోయిన వెంకటేశ్వర్లును ఓదార్చి సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి, డోర్నకల్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మరియన్నకు రైతునేస్తం పురస్కారం

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో నిర్వహించిన రైతునేస్తం అవార్డుల ప్రధానోత్స వంలో భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రైతునేస్తం ఏడిటర్ యండపల్లి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్నకు రైతునేస్తం-2025 పురస్కారాన్ని అందుకున్నారు. రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ పంట మార్పిడి ద్వారా ఉద్యాన పంటల విస్తరణ, సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ ముప్పై వేల ఏకరాల్లో ఆయిల్‌ఫామ్ తోటలు, పదివేల ఏకరాల్లో ఉద్యాన పంటలు విస్తరణ చేసినందుకు ఈ పురస్కారాన్ని అందుకున్నట్లు తెలిపారు.

## డ్రైను నిర్మాణానికి నిధులు కేటాయించాలి

**13వ వార్డులో సిపిఎం పాదయాత్ర**

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :

పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ పై గ్రామపంచాయతీకి సమగ్రమైన ప్రణాళిక లేదని, సమగ్ర ప్రణాళిక రూపొందించాలని,పేదలు నివసించే కాలనీల పట్ల గ్రామపంచాయతీ అధికారులు నిధులు కేటాయించకుండా వివక్షత చూపుతున్నారని సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి విమర్శించారు. సిపిఎం పార్టీ మాస్ లైన్ కార్యక్రమంలో భాగంగా సమస్యలపై అధ్యయనం చేస్తూ నిర్వహిస్తున్న పాదయాత్ర సందర్భంగా అనేక సమస్యలను ప్రజలు పాదయాత్ర బృందం దృష్టికి తీసుకువచ్చారని అన్నారు.13 వ వార్డులోని ద్వారకా నగర్ లోని ఎమ్మెల్యే గారి ఇంటి వెనుక వీధిలో చిన్న వర్షానికే డ్రైనేజీ పొంగి ఇండ్లు ముంపుకు గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పాదయాత్ర బృందానికి బాధితులు తెలిపారని,కుర్రాజులగుట్ట పాల కేంద్రంలో ఉన్న పురాతన వాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూడుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నదని చుట్టూ నివాసం ఉంటున్న ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారని అన్నారు. ఏఎంసీ కాలనీ శివారులో ప్రమాదకరంగా ఉన్న డ్రైను నిర్మాణానికి తక్షణమే నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.




పేదల నివాసం ఉంటున్న ప్రాంతాలకు గ్రామపంచాయతీ నుండి నిధులు కేటాయించడంలో వివక్షత చూపుతున్నారని ఇది సరైనది కాదని అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ పట్ల సమగ్రమైన ప్రణాళిక అధికారులకు లేదని తక్షణమే సమగ్రమైన ప్రణాళిక రూపొందించాలని డిమాండ్ చేశారు. 13వ వార్డు పరిధిలో కొనసాగిన పాదయాత్రలో జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్ ఉస్తేలా జ్యోతి, కోరాడ శ్రీనివాస్, జీవనజ్యోతి,అజయ్ కుమార్,కనకశ్రీ, శాఖ కార్యదర్శులు కాపుల దుర్గారావు,కాకా రమణ, జి. నాగలక్ష్మి, సీత, గోవర్ధన ఝాన్సీ, గిరిజన సంఘం నాయకులు కుంజా విజయ సోయం జోగారావు, సున్నం ప్రవీణ్, ఐద్వా నాయకులు వై పూర్ణిమ, గౌతమి, సిహెచ్ వెంకటరమణ, రమాదేవి,అల్లాడ సత్యవతి,సీత, డివైఎఫ్ఐ నాయకులు డి. సతీష్ కుమార్,ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.




## షుగర్ వ్యాధి నిర్ధారణ శిబిరం విజయవంతం

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణంలోని కేసీఆర్ కాలనీలో గల డబుల్ బెడ్ రూమ్ సముదాయం నందు ఉన్న ప్రజలకు లయన్స్ క్లబ్ తరుపున ఆదివారం షుగర్ వ్యాధి పరీక్షలు చేశారు. షుగర్ వ్యాధి ఉన్నవారు,లేనివారు ఈ పరీక్షలు చేపించుకొని వారికి ఎంత శాతం షుగర్ ఉందో తెలుసుకున్నారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ తరపున షుగర్ వ్యాధి ఉన్నవారికి ఆరోగ్యపరమైన సూచనలు,సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం కార్యదర్శి సిద్దారెడ్డి, లయన్స్ సభ్యులు సోమరౌతు శ్రీనివాస్, హరిచ్చంద్ర నాయక్, పరిమి సోమశేఖర్, జిందా, నరసింహ చారి పాల్గొనగా ప్రగతి దయాగ్నస్టిక్స్ సిబ్బంది, స్థానికుడు ఆవుల సుబ్బారావు సహకారం అందించారు.

## ప్రజా సమస్యల పై బిఆర్ఎస్ దశల వారి ఆందోళన

**పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన రావులపల్లి**

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :

ప్రజా సమస్యలపై పార్టీ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనకు సిద్ధం కావాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి మాయమాటలు చెప్పి అబద్ధాలు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పార్టీ పతాకాన్ని రావులపల్లి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటం రూపకల్పన చేయాలని,భద్రాచలం పట్టణంలో అసంపూర్తిగా ఉన్న సమస్యల పరిష్కారం కొరకు దశల వారి ఆందోళనకు శ్రీకారం చుట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు కొరకు పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కొరకు ప్రజల పక్షాన పోరాటం చేసి అడుగున కాంగ్రెస్ ఇచ్చిన



హామీలను ప్రజలకు గుర్తు చేస్తూ ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ కో. కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, అయినాల రామకృష్ణ, రావూరి రవి కిరణ్, కొలిపాక శివ, పసుపులేటి రమేష్, బాడిస నాగరాజు, బాసిపోయిన మోహన్ రావు, కల్లూరి శ్రీరాములు, అంబటి కర్ర కృష్ణ, ముర్రాల డానియల్ ప్రదీప్, జక్కం గోపి, గొల్ల మన్మధరావు,ముత్యాల దినేష్ బాబు, మహిళా విభాగం నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి, రవి కుమారి, తెల్లం కామేశ్వరి, ప్రియాంక తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలి

**లంక అబ్బులు**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం లక్ష్మి నగరం ఎమ్మెల్యే క్యా ంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలసమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లంక అబ్బులు మాట్లాడుతూ... టిఆర్ఎస్, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంద పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చలే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు.రామచంద్రునిపేటలో ఇందిరమ్మ ఇల్లు మొదటివిడతలో 11.మందికి, రెండో విడత లో 11 మందికి ప్రభుత్వం మంజూరు చేస్తే,60 ఇల్లు మంజూరు చేశారని ప్రజలను తప్పు దోవపటించే ప్రయత్నం చేస్తున్నారని,కానీ ప్రజలు తప్పుడు ప్రచారాలు నమ్మరని, కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విశ్వాసంతో ఉన్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజా ప్రభుత్వం అని ప్రజలు గ్రహించాలని ఎలక్షన్ లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని అన్నారు.రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,కరెంట్ ఉచితం, ప్రజలకు సన్నబియ్యం, రైతు రుణమాఫీ,ఆరోగ్యశ్రీ రూ.10లక్షలకు పెంపు,ఇందిరమ్మ ఇల్లు మంజూరు,రైతులకు సబ్సిడీ పై పనిముట్లు,రైతుపండించిన వడ్లకు రూ.500కు బోనస్ ఇలా ఎన్నో పథకాలు అమలు చేస్తుందని తెలియజేశారు.ఒక్క దుమ్ముగూడెం మండలంలో రూ.10కోట్లతో సీసీరోడ్లు అభివృద్ధి చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వమేనని, గత ప్రభుత్వం కాలంలో ఎంత అభివృద్ధి చేసారో ప్రజలకు తెలుసునని అన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, మాజీ జడ్పీటీసీ అనే సత్యనారాయణ (సత్యాలు ),మాజీ సర్పంచ్ మట్టాశివాజీ, జీరి సత్యనారాయణ,కొండపల్లి నరేంద్ర, అల్లాడి వెంకటేష్,గెద్దం బాలాజీ,మోతుకూరి శ్రీకాంత్,యూత్ నాయకులు కోడి చంటి,కోర్స సీతారాములు,పాయం వెంకటేష్,పొడియం సుబ్బారావు, చంటి ఖాదర్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## తులసమ్మ చెరువుకు మరమ్మత్తులు చేయడానికి ఫారెస్ట్ అధికారులు పర్మిషన్ ఇవ్వాలి

**మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం పావులూరిపేట గ్రామంలో మాస్ లైన్ లో భాగంగా సిపిఎం పార్టీ గ్రామ జనాల బాడి సమావేశం సొసైటీ డైరెక్టర్ ఉబ్బా భద్రయ్య అధ్యక్షతన ఆదివారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్ మాట్లాడుతూ..తులసమ్మ చెరువు మరమ్మతులు చేయడానికి ఫారెస్ట్ పర్మిషన్ ఇవ్వాలని, ప్రభుత్వాన్ని ఫారెస్ట్ అధికారులను ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా తులసమ్మ చెరువు మూడు గ్రామాలకు ఉపయోగపడుతుందని పౌలూరిపేట నారాయణరావుపేట గంగవరం గ్రామాలకు సుమారు 600 ఎకరాలకు సాగునీరు అందించడానికి ఉపయోగపడే చెరువుకి క్లియరెన్స్ ఇచ్చి ఆదివాసి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని,ఫారెస్ట్ అధికారులనుకోరారు. గత ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం ద్వారా తులసమ్మ చెరువుకి 90 లక్షల రూపాయలు కేటాయిస్తే ఫారెస్ట్ అధికారులు పర్మిషన్ లేదని ఆపడం జరిగిందని,వెంటనే పర్మిషన్ ఇవ్వాలని గతంలో మూడుసార్లు మరమ్మత్తులు చేయడం



జరిగిందని, ఇది కొత్తగా పోస్తున్న చెరువు కాదని ఫారెస్ట్ అధికారులు అర్థం చేసుకోవాలని అన్నారు.లేదంటే రానున్న కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, మండల కమిటీ సభ్యులు సరియం కోటేశ్వరరావు,కూరం వీరభద్రం,సరియం ప్రసాద్, శాఖ కార్యదర్శి మడివి అర్జున్,ఆపక రామకృష్ణ, ఉబ్బా రాంబాబు, గ్రామ పూజారి సరియం సీతారామయ్య, గ్రామ పటేల్ అబ్బా అర్జున్, కుంజా వీరస్వామి, మాజీ వార్డ్ మెంబర్లు ఉబ్బా వెంకటేశ్వర్లు, మడకం వీరభద్రం, నరసయ్య, సోందే సుబ్బయ్య,సరియం వెంకటేశ్వర్లు, పాయం చంటి, రాందాస్, కుంజా వెంకయ్య ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ అధికారులకు అభినందనలు ...సిపిఎం

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం జడ్.వీరభద్రపురం గ్రామంలో ఇంటింటికి మిషన్ భగీరథ పైప్ లైన్లు జెసిపి తో అధికారులు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొమరం చంటి మాట్లాడుతూ జెడ్ వీరభద్రపురం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు అధికారుల దృష్టికి ఇంటింటికి పైపులైన్లు వేయాలని వినతి పత్రాలు ఇచ్చిన ఫలితంగా ప్రభుత్వం అధికారులు స్పందించి గ్రామానికి ప్రతి ఇంటికి త్రాగునీరు మిషన్ భగీరథ పైప్ లైన్లు వేయడం సంతోషంగా ఉందని,సంబంధిత ప్రభుత్వ అధికారులకు సిపిఎం పార్టీ తరపున అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో అంజుపాక మాజీ ఉపసర్పంచ్ సొందే కొండ బాబు. కోటేశ్వరరావు. శ్రీను. భద్రయ్య. చిట్టిబాబు. నరసింహారావు. శ్రీరాములు వెంకటేశ్వరావు. కన్నయ్య. భీమయ్య గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభాస్ అభిమానుల ఔదార్యం

**వృద్ధాశ్రమంలో పండ్లు,రొట్టెలు పంపిణీ**

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :



ప్రముఖ సినీనటుడు ప్రభాస్ 46వ జన్మదిన వేడుకలను భద్రాచలం పట్టణ శివారు ప్రాంతమైన ఎటపాకలో గల వృద్ధాశ్రమంలో ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి నరేష్, కె. వంశీ, కె. రాఘవ, జి.ప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వృద్ధులకు, అనాధలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ... రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా మంచి పేరు తెచ్చుకోవడమే కాకుండా ఆపద సమయాల్లో, విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు మంచి చేసేందుకు విరాళాలు ఇచ్చేందుకు ముందు వరుసలో ఉంటారని, అదేవిధంగా ఆయన అభిమానులుగా సేవా కార్యక్రమాలకు మా వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ వేడుకల్లో ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు కె. నవదీప్, జి. పండు, కె. బన్ను, పాల్గొన్నారు.



## గిరిధర్బార్ కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

**ఐటిడిఏ పిఓ బి.రాహుల్**

భద్రాచలం,ప్రభాతవార్త :



సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్

**- 135 మంది రోగులకు పరీక్షలు**

**- కార్డియాలజీ, న్యూరో,గ్యాస్ట్రో, యురాలజీ విభాగాల్లో సేవలు**

కొత్తగూడెం, అక్టోబర్ 26 ప్రభాతవార్త:



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ నందు సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించబడింది. కార్డియాలజీ అండ్ న్యూరాలజీ నిఖిల్ హాస్పిటల్ ,హైదరాబాద్ మరియు న్యూరాలజీ, యురాలజి, గ్యాస్ట్రో ఎంట్రాలజీ డెక్కన్ హాస్పిటల్ నిపుణ వైద్యులు ఈ క్యాంప్‌లో సేవలు అందించారు.



సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు , పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ క్యాంప్‌లో పాల్గొన్నారు. మొత్తం 135 మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ హెల్త్ క్యాంప్‌ను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యన్. బలరాం ఆదేశాల మేరకు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు సలహా, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ సూచనలతో ఏర్పాటు చేశారు. అడిషనల్ సీఎంవో ఉష పర్యవేక్షణలో ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైకియాట్రిస్ట్ డాక్టర్ విశ్వమేది, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ పి.బి. అవినాష్, మెయిన్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వంట కార్మికులకు, తీరని అన్యాయం జరుగుతోంది...

**- రౌండ్ టేబుల్ సమావేశంలో ఏఐటీయూసీ నేతలు**

**నరాటీ, కంచర్ల**

పాల్వంచ టౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న వంట కార్మికులకు, తీరని అన్యాయం జరుగుతోందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి నరాటీ ప్రసాద్, కె జమలయ్యలు అన్నారు. ఉపాధ్యాయ, విద్యార్థి, యువజన, మహిళ, ప్రజా సంఘాల నేతలు,తో రౌండ్ టేబుల్ సమావేశం లో వంట కార్మికుల పోరాటంకి మద్దతు. పాల్వంచ సీఆర్ భవన్ లో మధ్యాహ్నం బోజన కార్మిక సంఘం ఏఐటీయూసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పనిచేస్తున్న వంట కార్మికుల సమస్యల,పరిశీలన కోసం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... పాఠశాలలలో గత 24 సంవత్సరాలుగా,వంట కార్మికులుగా పనిచేస్తూ, వారి సొంత డబ్బులతో వంటలు చేస్తూ నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందిస్తున్న వంట కార్మికులకు, వంట బిల్లులు నెలల తరబడి పెండింగ్లో ఉంటే, ఎలా వంటలు చేస్తారు అన్నారు, అలాగే విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మెనూ చార్జీలు,ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరలకు చాలా వ్యత్యాసం ఉన్నందున,నాణ్యమైన భోజనాలు అందించలేకపోతున్నారు అన్నారు, అలాగే అతి తక్కువగా వచ్చేతనాలు కేవలం 3000 రూపాయలు, అందులో కేంద్ర ప్రభుత్వం అయితే కేవలం 600 రూపాయలు మాత్రమే చెల్లిస్తూ, ఆ వేతనాలు కూడా నెలలకు నెలలు పెండింగ్లో ఉండడం మూలాన కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు, అదీ కాక, మెనూ చార్జీలు పెంచకుండా,ఈ మధ్యలో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని, ఒకే కర్రీకి డబ్బులు చెల్లిస్తూ, రెండు కర్రీలు వండాలి అని



చెప్పడం,కోడిగుడ్డుకు రూపాయలు ఆరు రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తే, మార్కెట్లో రూపాయలు ఏడు నుండి, ఎనిమిది వరకు లభిస్తుంది,మరి ఈ వ్యత్యాసంతో వారానికి మూడు కోడిగుడ్లు ఎలా అందిస్తారు అన్నారు, అది కాక పాఠశాలలో డ్వాక్రా గ్రూపుల పేరుతోని, అలాగే కొందరు ప్రథోనోపాధ్యాయులు కూడా వండితే వండండి లేకుంటే వెళ్ళండి అని మానసిక వేదనకు గురి చేయడం చాలా అన్యాయం అని వాపోయారు, కనుక ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రూ.10,000 చెల్లించాలని,అలాగే వంట సరుకులు పూర్తిగా ప్రభుత్వమే సరఫరా చేయాలి,లేదా ప్రతి విద్యార్థికి మెనూ ఛార్జి రూపాయలు 25లు చెల్లించాలని కోరారు, అలాగే ప్రధానోపాధ్యాయులు, డ్వాక్రా గ్రూప్ సభ్యులు, ఇతరత్రా ప్రజాసంఘాల నాయకులు, వంట కార్మికులకు మీద ఒత్తిడి చేయకుండా, వారికి సహకరించాలని పిలుపునిచ్చారు, వంట కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు మేమంతా మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు,ఈ సమావేశంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ ప్రెసిడెంట్ దాసుల పుష్పవతి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండూరి ప్రభావతి, మహి రైతు సంఘము జిల్లా నాయకులు జరుపుల మోహన్, ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు అల్లి వెంకటేశ్వర్లు, వంట కార్మిక సంఘము జిల్లా నాయకులు. ధన లక్షి  ్మ, శారద, లక్మి. రమాదేవి. శారద, లలిత, లక్షి  ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పడమట నర్సాపురం అయ్యప్ప మాలదారులు పాదయాత్ర

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 26:

మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామం చెందిన అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టిన 24 మంది మాలధారులు ఆదివారం పాదయాత్ర నిర్వహించారు. పడమటి నర్సాపురం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నుంచి తల్లాడ కొత్తగూడెం ప్రధాన రహదారిపై జూలూరుపాడు, సాయిరాం తండా, వినోబానగర్, ఏనుకూరు మీదుగా గార్లొడ్డు గ్రామంలోని పవిత్ర పుణ్యక్షేత్రం లక్షీ  ్మ నరసింహ స్వామి సన్నిధి వరకు సుమారు 16 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. స్వామియే.. శరణమయ్యప్ప అంటూ భక్తి పాటలు ఆలపిస్తూ పాదయాత్ర చేస్తూ భక్తిని చాటుకున్నారు. లక్షీ  ్మ నరసింహ స్వామి ఆలయంలో మాలధారులు



ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి మాలధారులు తెల్లబోయిన విశ్వనాథ్, తెల్లబోయిన రమేష్, కొదుమూరి కౌశిక్, సాదం వీరస్వామి, మొగిలిపువ్వు నాగరాజు, దారబోయిన వీరబాబు, మాలోతు వంశీ, తెల్లబోయిన భానుప్రసాద్, తెల్లబోయిన కోటేశ్వరరావు, గోసు రామారావు పలువురు ఉన్నారు.

# ఫలహారాలు తయారీ భావన నిర్మానికి విరాళం..

పాల్వంచ టౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో శ్రీనివాసగిరి గుట్ట పైన వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం కింద పాదాల సన్నిధిలో ఫలహారాలు



తయారు చేయుటకు సంబంధించిన భవనము నిర్మించడం జరుగుతుంది. ఈ భవన నిర్మాణానికి అయ్యేటటువంటి ఖర్చు మొత్తం పట్టణానికి చెందిని ప్రముఖులు చావా శ్రీనివాసరావు తన కుమార్తె లక్షి  త వివాహం సందర్భంగా విరాళంగా అందజేశారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# కార్పోరేట్ శక్తుల కోసమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కుట్ర...

**- ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలతో అడ్డుకుంటాం**

**- జిఎల్బికేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్**

కొత్తగూడెం, అక్టోబర్ 26 ప్రభాతవార్త:

పెట్టుబడిదారి కార్పోరేట్ శక్తులకు 150 ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థను దారదత్తం చేయడం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిరంకుశ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలను చేపడతామని జి ఎల్ బి కే యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్ అన్నారు. స్థానిక ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యాలయంలో ఆదివారం గోదావరి లోయ బొగ్గు గని కార్మిక యూనియన్ జి ఎల్ బి కే యు(ఐ ఎఫ్ టి యు)ముఖ్యుల సమావేశం రాష్ట్ర నాయకులు ఎల్ రవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 150 ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ ను, నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ విధానాల వల్ల తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని సింగరేణిని పూర్తిగా హరించేందుకు కుట్రలు చేస్తుందని, సింగరేణి సర్వే చేసుకున్న గనులను కూడా ప్రారంభించకుండా అనేక అడ్డంకులు సృష్టిస్తూ అడుగడుగునా ఆటంకం కలిగిస్తున్నాయని అన్నారు. ఎంతోమంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను,నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించి కార్మిక హక్కులు హరించకపోవడమే కాకుండా కార్మికుల సంఖ్య కూడా రోజురోజుకు తగ్గిపోతూ 1,16,000 మంది కార్మికుల ఉన్న సంస్థలో ప్రస్తుతం 40,000 మంది కార్మికులు మాత్రమే పనిచేసే స్థాయికి దిగజార్చిందని కేంద్రంలో మోడీ,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేట్ విధానాలకు ఊడిగం చేస్తున్నాయని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై ధ్వజమెత్తారు. సింగరేణిలో కార్మిక వర్గం వారి హక్కుల సాధన కోసం జరిగిన ఉద్యమంలో ఎంతోమంది అమరులయ్యారని ఎన్నో సంవత్సరాల నుండి సంస్థకు వేలకోట్ల లాభాలను తీసుకొస్తున్నారని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో కూడా కార్మికులదే ప్రధాన భూమికని అలాంటి తరాణంలో సంస్థ ను లాభాల బాటలో నడిపించడానికి నేటికీ కార్మికులు ఎంతో శ్రమిస్తున్నారని ఆయన కూడా పాలకులు కొంతమంది తమ తాబేదారుల కోసం ఈ సంస్థను కాలరాసే అందుకు కుట్రలు చేస్తున్నారని రోజురోజుకు సంస్థ ముంచకొస్తుందని ఈ సమస్త సొంత ఖర్చులతో సర్వే చేసుకున్న గనులను కూడా ప్రైవేటు వారికి అప్పగించేందుకు ప్రయత్నించటం అత్యంత శోచనీయమని ఆయన అన్నారు. సింగరేణి లోని కార్మికుల సమస్యలైన వాస్తవ లాభల్లో 35 శాతం వాటా ఇవ్వాలని, స్వంత ఇంటి పథకం అమలు చేయాలనీ, మెడికల్ బోర్డు ఏర్పాటుచేయాలనీ అందరిని ఆన్ ఫిట్ చేసి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, మారుపేర్ల సమస్య విషయంలో అడ్వకేట్ జనరల్ న్యాయ సలహా త్వరగా ఇచ్చేట్లు ఆదేశాలి వ్వాలన్నారు. ఇన్కమ్ టాక్స్ విషయంలో పెరక్యూస్ పై రికవరీ చేసిన వాటిని కార్మికులకు రిఫండ్ చేయాలనీ, నూతన బొగ్గుగనులు వచ్చేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలిచ్చి, కోయగూడెం 3,సత్తుపల్లి 3,తాడిచర్ల 2 బ్లాకులను సింగరేణికే వచ్చేవిదంగా తగు నిర్ణయం తీసుకోవాలన్నారు. సింగరేణి రక్షి  ంచుకునే బాధ్యత అన్ని కార్మిక సంఘాలపై ఉందని,గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు కూడా కార్మిక వర్గ హక్కుల కోసం సంస్థ రక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఐక్య ఉద్యమాల ద్వారా పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డం రవి, చర్ప కృష్ణ, రాంశెట్టి లక్షి  ్మ, చీరాపు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వెలగని వీధిలైట్లతో అవస్థలు...

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త: మండలంలోని చాతకొండ పంచాయతీలో రెండు మూడు నెలల నుండి లైట్లు వెలగడం లేదు. స్థానిక ప్రజలు భయపడుతున్నారు. ఐయినా కానీ అధికారులు పట్టించుకోవడం లేదు. చీకటి ఉండడంతో పాములు, విష పురుగులు వస్తున్న కూడా కనబడటం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారి స్పందించి లైట్లు వేయించాలని పంచాయతీ ప్రజలకు కోరుతున్నారు. అదేవిధంగా పంచాయతీలో చాలా చోట్ల ఇలాంటి పరిస్థితి ఉందని స్థానికులు చెప్తున్నారు.






# కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయి

- రేపు మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలను ఘనంగా జరపాలి
- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ టౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త:



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ అయ్యప్ప నగర్ లోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్నధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్, రైతు బీమా, వంటి పథకాలు మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, సబ్సిడీ ధరలపై గ్యాస్ పంపిణీ, ఉచిత సన్న బియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు, తెల్ల రేషన్ కార్డుల, పంపిణీ వంటి మహత్తర పథకాలు చేపట్టిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇందిరమ్మ ఇళ్ళకు 5 లక్షల రూపాయల, భూభారతి చట్టం తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ కె దక్కిందని కొత్వాల అన్నారు.

**- మంత్రి పొంగిలేటి జన్మదిన వేడుకలను ఘనంగా జరపాలి: కొత్వాల**

ఈనెల 28 తేదీన రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలను పాల్వంచలో ఘనంగా జరపాలని కొత్వాల అన్నారు. మండలంలోని అన్ని పంచాయతీలలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులతో కేక్ కటింగ్ జరపాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అన్నదానాలు నిర్వహించాలన్నారు. ఫ్లెక్సీలు కట్టించి జన్మదిన కేక్ కటింగ్ లు జరపాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, కాపర్తి వెంకటాచారి, చింతా నాగరాజు, దారా చిరంజీవి, ఉండేటి శాంతి వర్ధన్, వై వెంకటేశ్వరరావు, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, కటుకూరి శేఖర్ బాబు, వాసుమల్ల సుందర్రావు, ఆవుల మధు, రవి గౌడ్, ఒల్లపల్లి రాంబాబు, గుగులోతు నందిని, భానోత్ బాలాజీ నాయక్, భూక్య ప్రసాద్, బండి నాగరాజు, పి వెంకన్న, బి అశోక్, ధర్మసోత్ చిన్న రాములు, ఉమా ప్రసాద్, సదాశివ, తెల్లం మల్లేష్, మాలు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్యం డ్రగ్స్‌పై యుద్ధం

- అర్ధరాత్రి పోలీసుల వాహన తనిఖీలు

పాల్వంచ రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల రూరల్ పరిధిలోని జాతీయ రహదారులపై పోలీసులు ఆధ్వర్యంలో చైతన్యం డ్రగ్స్ పై అలాగే భద్రాద్రి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడం కోసం శనివారం అర్ధరాత్రి పోలీసుల ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సతీష్ కుమార్, సీఐ సతీష్ కుమార్, పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే కాలంలో బిఆర్ఎస్ పార్టీదే గెలుపు...

- బిఆర్ఎస్ నాయకులు
- గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ జెండాలను ఎగరవేసిన నాయకులు

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 26(ప్రభాతవార్త): స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ విజయకేతనం ఎగరవేస్తుందని. బిఆర్ఎస్ నాయకులు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాలతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకుడు వేముల హరీష్ సూచనలతో అన్నపురెడ్డిపల్లి మండలంలోని ఎర్రగుంట, గుంపెన, రాంనగర్, మహబూబ్ నగర్, పలు గ్రామాల్లో యువజన అధ్యక్షుడు వద్ది వెంకటేష్, యువకులు, కార్యకర్తలు, నాయకులు భారత రాష్ట్ర సమితి పార్టీ గులాబీ రంగు జెండాను ఆదివారం ఎగరవేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కైవసం చేసుకుంటుందని నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 420 హామీలతో ప్రజలను మోసం చేసిందని ఎద్దేవా చేశారు. ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు పూర్తయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చు కోలేకపోవటమే. అసమర్థ పాలనకు అద్దం పడుతుందని దుయ్యబట్టారు. పల్లెల్లో పారిశుధ్యం పడకేసిందని. గ్రామ పంచాయతీలకు నిధులు లేక అధికారులు అవస్థలు పడుతున్నారన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచకోక పేరుకు పోతున్నాయన్నారు. రాష్ట్ర ప్రజలు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని పలువురు స్పష్టం చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్తారని విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధీర్, చిరంజీవి, వెంకటేశ్వరరావు, మనోజ్, సురేష్, సుభాని, ఆశు, శ్రీనివాసరావు, బాజీ, సయ్యద్ గాలిబ్, షేక్ ముజాహిద్, షేక్ ఖదీర్, షేక్ ఆసిఫ్, షేక్ అర్షద్, షేక్ సమీర్, షేక్ సుభాని, షేక్ మహ్మద్ అలీ, షేక్ యాకూబ్ పాషా, షేక్ అబ్దుల్ హానీఫ్, షేక్ అబ్దుల్ హుస్సేన్, పత్తిపాటి ప్రభాకర్, షేక్ మాలిన్, షేక్ పెంటు సాహెబ్, షేక్ ఆరిఫ్, షేక్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



# పాల్వంచలో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

పాల్వంచ, అక్టోబర్ 26 ప్రభాతవార్త:



పాల్వంచలోని సాంఘిక సంక్షేమ శాఖ మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం మహిళలు ఎదుర్కొంటున్న రొమ్ము క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బసవతారక ఎండో అమెరికన్ హాస్పిటల్, హైదరాబాద్ సహకారంతో కొల్లి ఫౌండేషన్ ఫౌండర్ కల్పనా చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన హాస్పిటల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రవిశంకర్ పాల్గొని మాట్లాడుతూ... మహిళల్లో అధికంగా కనిపిస్తున్న వివిధ రకాల క్యాన్సర్ల గురించి వివరించి,



రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించడం, పరీక్షల ప్రాధాన్యం, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. సదస్సు అనంతరం పాల్వంచ అంబేద్కర్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, తిరిగి అంబేద్కర్ సెంటర్ వద్ద మానవ హారం ద్వారా సామాజిక చైతన్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ చైర్మన్ గూడూరు సత్యనారాయణ, జగదీష్, హాస్పిటల్ ఏజీఎం లక్ష్మయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, డాక్టర్ విజయలక్ష్మి (గైనకాలజిస్ట్), పాల్వంచ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ లక్ష్మీప్రసన్న, కనగాల అనంత రాములు, ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రూప్లా నాయక్, వాలంటీర్లు రమేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఫౌండేషన్ ఫౌండర్ కల్పనా చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలాలి...

- కరపత్రాలు పంచుతూ ఇంటింటికి సిపిఐ
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు

పాల్వంచ రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త:



సిపిఐ 100 సంవత్సరాల ముగింపు డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు పాల్వంచ మండలం నుండి వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు. ఆదివారం పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామంలో 100 సంవత్సరాల చరిత్ర తెలియజేస్తూ నిధి వసూల్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం వీసంశెట్టి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ... భారత కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 25. 12.1925 స్థాపించిన దగ్గర నుండి నేటి వరకు ప్రజలు కార్మికులు రైతులు కర్షకుల సమస్యలపై అనేక ఉద్యమాలు చేసి ఎన్నెన్నో విజయాలు సాధించి డిసెంబర్ 26 నాటికి 100 వసంతాలు పూర్తవుతున్న సందర్భంగా ప్రజలు ఆర్థిక సహాయ సహకారాలు అందించి ఐదు లక్షల మందితో ఖమ్మంలో జరిగే బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు లేవుడియా చందూలాల్, శాఖ నాయకులు ధరమ్సోత్ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో పంచాయతీరాజ్ రహదారులకు మహర్దశ

**- 15 రహదారులకు రూ.56.78 కోట్లు మంజూరు**

మధిర అక్టోబర్ 26 ప్రభాతవార్త:

నియోజకవర్గ పరిధిలోని పంచాయతీరాజ్ రహదారుల నిర్మాణానికి రూ 56.78 కోట్ల రూపాయలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేశారుగ్రామీణ ప్రజల సౌకర్యార్థం, వ్యవసాయ రవాణా సులభతరం చేయడం, గ్రామీణ ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామీణ రహదారుల నిర్మాణ చర్యలలో భాగంగా మధిర నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంత పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని 36.80 కిలోమీట 15 రహదారులకు రూ.56.78 కోట్ల రూపాయలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేశారు. నియోజకవర్గ పరిధిలో విద్యుత్ శాఖ కు ఐదు సబ్ స్టేషన్ నిర్మాణంతోపాటు మధిర పట్టణంలో అంతర్గత కేబుల్ నిర్మాణానికి రూ 43 కోట్ల రూపాయలను మంజూరు చేసిన ఆయన, పంచాయతీరాజ్ శాఖకు సుమారు 57 కోట్ల రూపాయలను మంజూరు చేయడంతో ఎప్పటినుండో అంతర్గత రహదారుల మరమ్మత్తులు లేని పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



**- మంజూరైన రహదారుల వివరాలు:**

మధిర మండల పరిధిలోని మల్లారం - మిట్టగూడెం 6.20కి.మీ రహదారికి గానం రూ.10.60 కోట్లు, అంబరుపేట - మటూరుపేట మధ్య 4.50కి.మీ రహదారికి గాను రూ.7.71 కోట్లు, తొండల గోపవరం - బొడ్డదేవరపాడు (1.00) రూ.1.74 కోట్లు,

**ముదిగొండ మండల పరిధిలోని** సువర్ణాపురం క్రాస్ రోడ్ - ముతారం మధ్య 2.20 కి.మీ రహదారికి గాను రూ.2.50 కోట్లు,మేడేపల్లి - లక్ష్మీపురం గ్రామాల మధ్య 3.60 కి.మీ రహదారి కి గాను 4 కోట్లు , బసవపురం నుండి పెద్దమండవ రోడ్ వరకు కల్వర్ట్ రిటైనింగ్ వాల్ రూ.30 లక్షలు,మేడేపల్లి - యడవల్లి జిల్లా పరిషత్ రోడ్, నుండి యోగానంద లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వరకు రహదారి నిర్మాణానికి రూ.50 లక్షలు, ఎర్రుపాలెం మండలం తక్కెల్లపాడు - మధిర యెర్రుపాలెం ఆర్ అండ్ బి రోడ్ 3.కి.మీ రహదారి నిర్మాణానికి రూ.4.50 కోట్లుఈనగాలి - సైదెల్లిపురం గ్రామాల మధ్య 3.5. కి.మీ రహదారికి రూ6.75 కోట్లుఇనగలి - సిద్ధినేనిగూడెం రహదారికి రూ.3.75 కోట్లు ములుగుమాడు - నాగవరపాడు రహదారికి రూ.3.75 కోట్లు పెద్దగోపవరం - బంజర రహదారికి రూ.65 లక్షలుచింతకాని మండల పరిధిలోని ఆనంతసాగర్ - రామకృష్ణాపురం - లచగూడెం మధ్య జిల్లా పరిషత్ రహదారికి రూ.2.80 కోట్లు

**బోనకల్ మండల పరిధిలోని** రాయన్నపేట - కలకోట గ్రామాల మధ్య 2.10 కి.మీ రహదారికి రూ.3.75 కోట్ల రూపాయలు, ముస్తికుంట్ల - చిరునోముల గ్రామాల మధ్య 2.30 కి.మీ రహదారి నిర్మాణానికి రూ3.45 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. ఈ పనులకు సంబంధించి త్వరలోనే భూమి పూజలు నిర్వహించి పనులు ప్రారంభించే అవకాశాలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.




# ఉపాధి హామీ చట్టని పరిరక్షించుకోవాలి..

**- కూలీల రక్షణ కోసం పోరాటాలే మార్గం..**

**- వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ మహాసభలో: పొన్నం**

చింతకాని ప్రభాతవార్త అక్టోబర్ 26:



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం పోరాటాలే మార్గమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని నాగలవంచ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ మహాసభ ఆదివారం జరిగింది. ఈ మహాసభకు వత్సవాయి జానకి రాములు ,బంధం రాజ్యం లు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు జరిగాయన్నారు పోరాటాల ఫలితంగా అనేకమంది కూలీలకు లబ్ధి చేకూరిందన్నారు యూపీఏ వన్ ప్రభుత్వంలో తీసుకువచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రస్తుత బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కూలీల వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ సీజన్లో తప్ప మిగతా సమయాలలో వ్యవసాయ కార్మికులు ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మధిర నియోజకవర్గం ఆంధ్ర ప్రాంతానికి సరిహద్దు లో ఉండటం వలన మధిర నియోజకవర్గంలోనే వ్యవసాయ కార్మికులు ఆంధ్ర ప్రాంతానికి పనుల కోసం వలస పోతున్నారన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తే వ్యవసాయ కార్మికులు వలస పోవలసిన అవసరం ఉండదన్నారు ఉపాధి హామీ పథకం ద్వారా అడిగిన వారందరికీ ఉపాధి కల్పించవలసి ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పెట్టిన కొర్రీల వలన వ్యవసాయ కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. అనేకమంది కూలీలు కుటుంబాలు గడవక ఉపాధి లేక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీనివాసరావు రైతు సంఘం జిల్లా నాయకులు మడుపల్లి గోపాలరావు. సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము ఆలస్యం రవి కందర బోయిన కొండలరావు రౌతు అప్పారావు నక్కన బోయిన శాంతారావు ఐదు మండలాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**- వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక..**



మధుర డివిజన్ వ్యవసాయ కార్మిక సంఘం నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ముష్టికుంట్ల గ్రామానికి చెందిన బంధం శ్రీనివాసరావు తూటికుంట్ల గ్రామానికి చెందిన పాపినేని రామ నర్సయ్య లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఉపాధ్యక్షులుగా వత్సవాయి జానకి రాములు బంధం రాజ్యం లను వీరితోపాటు కార్యవర్గ సభ్యులుగా 26 మందిని ఎన్నుకోవడం జరిగింది...

# మధిరలో ఐదువేల ఏళ్ల నాటి దారుశిలాజం లభ్యం

**- రైల్వే రామాలయం ప్రాంగణంలో గుర్తించిన పురావస్తు శాస్త్రవేత్త**

మధిర అక్టోబర్ 26 ప్రభాతవార్త :

సుమారు 5వేల ఏళ్ల నాటిదిగా భావిస్తున్న దారు శిలాజం (రాయి) తవ్వకాల్లో వెలుగు చూసింది. మధిర పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఉన్న పురాతన శ్రీ కోదండ రామాలయంలో పునర్నిర్మాణ పనుల సందర్భంగా ఈ రాయి కనపడింది. ఆలయ పునర్ నిర్మాణానికి సంబంధించి రైల్వే యంత్రాంగం స్థానిక నాయకులు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఆదివారం ఆలయాన్ని పునర్నిర్మానంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు గురించి సూచనలు సలహాలు ఇచ్చేందుకు ప్రముఖ వాస్తు శిల్పి అమరావతి బుద్ధ విహార సీఈవో తెలంగాణ రాష్ట్ర నాగార్జున బుద్ధవనం ప్రాజెక్ట్ మాజీ చీఫ్ అడ్వైజర్ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి మధిర రైల్వే రామాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేసిన ఆయన అచేతనంగా ఆలయ ప్రాంగణంలో ఉన్న ఒక పురాతన రాయిని పరిశీలించి ఆశ్చర్యానికి లోనయ్యారు. ఆ రాయిని తనదైన అనుభవంతో పరిశీలించి అది సుమారు ఐదు కోట్ల సంవత్సరాల వయసు ఉంటుందని, దానిని దారుశిలజంగా అంటారని ఆయన తెలిపారు. అతి పురాతనమైన ఈ రాయిని విస్తృత పరిశీలన కోసం హైదరాబాదుకు పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎంతో చరిత్ర కలిగిన మధిర రైల్వే రామలయం వద్ద ఐదు కోట్ల సంవత్సరాల వయసు కలిగిన రాయి కనిపించడం పట్ల ఆలయ పునర్నిర్మాణ కమిటీ ఆశ్చుర్య వ్యక్తం చేశారు. మధిర ప్రాంతం చారిత్రాత్మక నేపథ్యం కలిగిన భౌగోళిక స్థితిని కలిగి ఉండడం, దీనితోపాటు విజయనగర రాజులతో పాటు కాకతీయ రాజులు ఈ ప్రాంతాల్ని తమ ఆధీనంలో ఉంచుకోవడం వంటి చారిత్రక నేపథ్యం ఉన్న క్రమంలో ప్రస్తుతం లభించిన దారు శిలాజం తో పాటు అనేక ఖనిజ సంపద నిక్షేపాలు కూడా ఈ ప్రాంతంలో నిక్షిప్తమై ఉండే అవకాశం ఉందని పురావస్తు విభాగానికి చెందిన శాస్త్రవేత్తలు గతంలో అభిప్రాయాలు వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు కోనా జనార్దన్ రావు, మల్లాది వాసు, సూరంశెట్టి కిషోర్, మిరియాల రమణ గుప్తా, పాటిబండ్ల సత్యంబాబు, కటికల సీతారాం రెడ్డి, కర్నాటి రామారావు, భాను ప్రకాష్ తదితరులు



# రాఘవపురం పరిశుభ్రంగా మార్చడమే మా లక్ష్యం..

**- రాఘవాపురంలో రెండో రోజు కొనసాగిన ఎన్ఎస్ఎస్ క్యాంప్..**

చింతకాని ప్రభాతవార్త అక్టోబర్ 26:






రాఘవపురం గ్రామంలో పరిశుభ్రత లక్ష్యంగా ఎన్ఎస్ఎస్ క్యాంపులో మా విద్యార్థులు పనిచేస్తున్నారని గాయత్రి కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సునీల్, జయప్రదలు తెలిపారు మండల పరిధిలోని రాఘవపురం గ్రామంలో గాయత్రి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో రెండవ రోజు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ నిర్వహించారు ఈ సందర్భంలో విద్యార్థులు గ్రామానికి చెందిన చెరువు కట్ట మీద ఉన్న చెత్తను తొలగించడరు వీధి కి అడ్డంగా ఉన్న పిచ్చి మొక్కలను తీసివేసి పొలిమేర యందు ఉన్న గుడి చుట్టూ చెత్తను తొలగించి పరిశుభ్రం చేయడం జరిగిందని వారు అన్నారు ఈ శిభిరం లో వాలంటీర్స్ చాలా చురుకుగా పనిచేస్తున్నారని, గ్రామములో ఇంకా ఉన్న సమస్యలనుతెలుసుకోవడానికి వాలంటీర్స్ ను టీమ్ లుగా చేసి సర్వే నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండపర్తి గోవిందరావు గాయత్రి కళాశాల అధ్యాపకులు ఉమా శంకర్, ఉపేందర్ ,చంద్రశేఖర్, రాజేష్, రాంబాబు, నరసింహారావు ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ టీమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న ఆంధ్ర ఫైనాన్స్ మాఫియా..

**- కోట్లల్లో చీకటి దందా..**

**- మోనముద్రలో అధికారులు..**

**ఇల్లందు టౌన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన కొంతమంది రాక్షసుల్లాంటి ఫైనాన్స్ నిర్వాహకులు ఇక్కడి ప్రాంత ప్రజలు, రైతులు, చిరు వ్యాపారులు, ఇతర వర్గాల ఆర్థిక అవసరాలను ఆసరా చేసుకుని ఇల్లీగల్ ఫైనాన్స్ దందాను కొనసాగిస్తున్నారు. ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే ఈ చీకటి వ్యాపారం సాగుతోంది. మరి అధికారులు ఎందుకు మోనంగా ఉన్నారనేది ప్రజల నుండి వస్తున్న సందేహం. ఇది ప్రజలను మరింత ఆందోళనకు గురి చేస్తోంది.

**- వారంలో నాలుగు రోజులు..**

ప్రతి బుధవారం, గురువారం, శనివారం, ఆదివారాలలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు వీరు రంగప్రవేశం చేసి, డబ్బులు వసూలు చేసుకుని మాయమవుతున్నారు. వారం వారం చెల్లించకపోతే దురుసుగా మాట్లాడి బెదిరిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. పరువు పోతుందనే భయంతో బాధితులు మరో ఫైనాన్స్ వారి వద్ద డబ్బులు తీసుకుని చెల్లించడం నిత్య కృత్యమైంది. ఇలా వడ్డీల వలలో చిక్కుకుపోతూ విలవిల్లాడుతున్నారు. ఈ దందా పూర్తిగా ఇల్లీగల్‌గా సాగుతుంది!

**- అధిక వడ్డీలు వసూలు చేస్తున్న మాఫియా..**

ఆర్థికంగా బలవంతులైన కొంతమంది ఆంధ్ర ఫైనాన్స్ నిర్వాహకులు రైతులు, చిరు వ్యాపారులకు డబ్బులు ఇచ్చి వసూలు చేసేందుకు సుమారు 10 మంది




వంనంషంలనం నియంమించారు. వీరికి ద్విచక్ర వాహనాలం, రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు జీతాలు ఇస్తూ అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారు. గ్రూపులుగా ఏర్పాటు చేసి, ప్రతి వారం ఆంధ్ర నుంచి వచ్చి డబ్బులు వసూలు చేసుకుని వెళ్లిపోతున్నారు. ఇది ఒక సంఘటిత నేరం లాంటిది. మరి పోలీసులు ఏమి చర్యలు తీసుకోరా అని ప్రశ్నిస్తున్నారు.

**- కోట్లల్లో దందా..**

ఇల్లందుతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ ఇల్లీగల్ ఫైనాన్స్ వ్యాపారం రూ. కోట్లల్లో సాగుతోంది. ఇంత పెద్ద దందా నడుస్తున్నా సంబంధిత శాఖల అధికారులకు తెలియదా? లేక తెలిసి కూడా మోనం వహిస్తున్నారా? ఈ ప్రశ్నలు ప్రజల మనసులో మెదులుతున్నాయి. ఫైనాన్స్ నిర్వాహకులు వివిధ ప్రాంతాలలో వేలు చెల్లించి అద్దె ఇండ్లలో ఉంటూ వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. ఫైనాన్స్ దందా ఎంత లాభదాయకంగా సాగుతుందో ఇట్టే అర్థమవుతుంది.

**- వారానికి ఫుల్ దావత్‌లు..**

**- ప్రజల డబ్బుతో చిల్ మోడ్..**

ఈ ఇల్లీగల్ ఫైనాన్స్ నిర్వాహకులు ప్రజల నుంచి సంపాదించిన డబ్బులతో వారానికి 2 నుంచి 3 సార్లు ఫుల్ గా దావత్ చేసుకుని చిల్ అవుతున్నారు. అనుమతులు లేకుండా సంపాదించిన ఈ డబ్బు వారి లగ్జరీ లైఫ్‌కు అద్దం పడుతున్నది. ప్రజలు వడ్డీల బారిన పడుతుంటే, వీరు మాత్రం అక్రమ సంపాదనతో పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారు.

**- నాశనం అవుతున్న ప్రజల జీవితాలు..**

ఈ ఇల్లీగల్ దందా ప్రజల జీవితాలను నాశనం చేస్తుంది. ఇప్పటికే అనేకమంది సొంత ప్రాంతాలను విడిచి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. కొంతమంది ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నట్టు సమాచారం. ఈ అక్రమ వడ్డీ వ్యాపారాన్ని అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలి. లేకుంటే రానున్న కాలంలో ప్రజల ప్రాణాల మీదికి వచ్చే అవకాశం లేకపోలేదు.

# గంజాయి రవాణా దారులపై పీడీ యాక్ట్!

**- జిల్లాలో మొదట జూలూరుపాడు, రెండోది ఇల్లందులో కేసు నమోదు**

**- డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు డ్రగ్స్‌పై యుద్ధం ప్రకటించిన పోలీసులు**

**- అవగాహన, చైతన్యంతో యువతలో మార్పుకు శ్రీకారం**

**- ఇకనుండి గంజాయి రవాణా చేసినా, సేవించినా, క్రయవిక్రయాలు జరిపిన ఉక్కు పాదం**

**ఇల్లందు రూరల్, అక్టోబర్, 26 ప్రభాతవార్త :**

ప్రభుత్వ నిషేధిత గంజాయి రవాణా పై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. దేశానికి వెన్నుముక లాంటి యువత జీవితాలను బుగ్గిపాలు చేస్తున్న గంజాయి రవాణా దారులపై డేగ కన్ను వేసి కటకటాల పాలు చేస్తున్నారు. అభం శుభం తెలియని విద్యార్థుల నుండి యువత వరకు మత్తుకు బానిసలుగా మారుస్తూ కోట్లకు పడగలెత్తుతున్న నేరస్తులపై పీడీ యాక్ట్ కేసును నమోదు చేస్తున్నారు. గతంలో గంజాయి రవాణా చేసినా, సేవించినా, క్రయవిక్రయాలు జరిపిన ఇంత భయంకరమైన కేసు నమోదు కాలేదు. గంజాయి రవాణా దారులు ఎన్నో సార్లు పట్టుబడినా పోలీసులు మామూలు కేసులు పెట్టి వదిలి వేసేవారు. దీంతో గంజాయి అక్రమ రవాణా దారుల ఆగడాలకు అడ్డుకట్ట లేకుండా పోయింది. పట్టుబడితే ఏముంది. జరిమానా విధిస్తారు.. వదిలేస్తారు అంతే కదా అన్న ధీమా నేరస్తులో ఉండేది. కానీ ప్రస్తుతం నుండి సీన్ మారింది. గంజాయి రవాణా చేస్తే భయంకరమైన పీడీ యాక్ట్ కేసు నమోదు చేసి జైళ్ళకు పంపిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ గంజాయి రవాణా నేరస్తుల గుండెల్లో వణుకు పుట్టించేలా పీడీ చట్టాన్ని తీసుకొచ్చారు. అందులో భాగంగా మహబూబాద్ జిల్లా కేసముద్రం మండలం కాశీరాం తండాకు చెందిన సపావత్ వెంకన్న పై గంజాయి కేసుల్లో పలు పోలీస్ స్టేషన్ లో నమోదయ్యాయి. అయినా అక్కడ మార్జనే ధ్యేయంగా పెట్టుకున్న అతడిపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఇల్లందు డిఎస్పి చంద్రభాను ఆదేశాలతో ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ పీడీ యాక్ట్ నమోదు చేసి చర్లపల్లి జైలుకు తరలించారు. దీంతో జిల్లాలో మొదటి పీడీ యాక్ట్ కేసు జూలూరుపాడు కాగా రెండవది ఇల్లందులో నమోదుకోవడం విశేషం.

**- పీడీయాక్ట్ (పీవెంటివ్ డి టెన్షన్)**

సమాజానికి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే నేరస్తులపై పీడీ యాక్ట్ చట్టంను ప్రయోగిస్తారు. పలుమార్లు నచ్చజెప్పిన ప్రవర్తనలో మార్పు రాని వారిపై ఈ కేసును నమోదు చేస్తారు. దీనివలన నేరస్తులు సుమారు సంవత్సర కాలం వరకు నాన్ బెయిల్ బుల్ లేకుండా జైల్లో ఉండడం జరుగుతుంది. ఒక్కసారి పీడీయాక్ట్ చట్టం ప్రయోగించిన నేరస్తుడిని నిర్బంధించిన తర్వాత విడుదల చేయడానికి ప్రమాదకరంగా పరిగణిస్తారు. పీడీ యాక్ట్ ప్రయోగించిన వ్యక్తి కి రాజ్యాంగపరంగా కొన్ని హక్కులను కోల్పోవడం జరుగుతుంది. ప్రభుత్వ నుండి ఆదుకునే పథకాలపై ఆంక్షలు ఉంటాయి.

**- యువత గుండెల్లో గుబులు**

గంజాయి రవాణా దారులు, సేవించిన, క్రయావిక్రయాలు జరిపిన పోలీసులు పీడీయాక్ట్ కేసును నమోదు చేస్తుండడం పట్ల యువత ఆందోళనలో ఉన్నారు. అడ్డదారుల్లో ధనార్జన చేపట్టాలని చూస్తే పీడీ యాక్ట్ లాంటి బ్రహ్మ హస్తానికి గురికాక తప్పదని భయపడుతున్నారు. పోలీసులు డ్రగ్స్ పై యుద్ధం ప్రకటించి ప్రజలను చైతన్య పరుస్తున్న దగ్గరి నుండి గంజాయి రవాణా చేయాలంటే దద్దరిల్లుతున్నారు. భవిష్యత్తు నాశనంతో పాటు రాజ్యాంగపరంగా అర్హతలు కోల్పోతామన్న ఆందోళన ఇప్పటికే మొదలైంది. అదేవిధంగా ఎవరైనా గంజాయి సేవించినా, క్రయావిక్రయాలు జరిపినా సరే వారిని కూడా పోలీసులు పలుమార్లు హెచ్చరిస్తారు. ప్రవర్తనలో మార్పు రాకపోతే వీరి పై కూడా పీడీకేసు నమోదు చేయడం జరుగుతుంది. చదువుతున్న విద్యార్థులు మత్తుకు బానిసలై గంజాయిని సేవిస్తే పోలీసులు ప్రయోగించే పీడీతో రాబోయే ఉజ్వల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపెడుతుంది. ఇప్పటికైనా యువత గంజాయి రవాణా, మదకద్రవ్యాలు, సేవించడం, క్రయవిక్రయాలను వదిలివేసి భవిష్యత్తులో ఉన్నతగా ఎదిగేందుకు దృష్టి పెట్టాలని ప్రజలు సూచిస్తున్నారు.

**- యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి : ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్**

యువత మాదకద్రవ్యాలు, గంజాయి అక్రమ రవాణా,



సేవించడం, క్రయ విక్రయాలకు దూరంగా ఉండాలి. జిల్లాలో ఇప్పటికే రెండు పీడీ యాక్టు కేసులో నమోదయ్యాయి. జూలూరంపాడం, ఇల్లందులో నమోదు చేశాం. సమాజానికి విఘాతం కలిగించే కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు. యువతపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలకు అనుగుణంగా నడుచుకుంటూ మంచి భవిష్యత్తును నిర్మించుకునే దిశగా ముందుకు సాగాలి. మత్తుకు బానిసలై ఆరోగ్యంతో పాటు భవిష్యత్తును చేజేతలా నాశనం చేసుకోవద్దు. ప్రస్తుత చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయి.

# విద్యతోనే కాదు, నైపుణ్యంతోనూ ఎదగాలి..

**- ప్రతీ చిన్న పనికీ ప్రభుత్వంపై ఆధారపడొద్దు...**

**- స్వయం కృషితో ముందుకు సాగాలి**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**కొత్తగూడెం, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**

స్వయం కృషితోనే గ్రామాభివృద్ధి సాధ్యం అని, పిల్లలకు విద్య అందించడం ద్వారా కుటుంబాల సామాజిక, ఆర్థిక స్థితిలో విశేష మార్పు తీసుకురావచ్చని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం నా బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఆదివారం పాల్వంచ మండలంలోని బంద్రుగొండ పంచాయతీ పరిధిలోని కోయగట్టు గొత్తికోయ గ్రామాన్ని సందర్శించిన ఆయన, గ్రామీణ ప్రజలతో ముచ్చటించి అభివృద్ధి చర్యలను సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మతో కలిసి గ్రామంలో మట్టితో ఇటికలు సిఎస్ఈబీ (కంప్రెస్డ్ స్టెబిలైజ్డ్ ఎర్త్ బ్లాక్ ) తయారీ విధానాన్ని స్వయంగా ప్రదర్శించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతీ చిన్న పనికీ ప్రభుత్వంపై ఆధారపడకుండా, స్వయం కృషితో ముందుకు సాగాలని గ్రామస్తులను ప్రోత్సహించారు. ఉదయం పూట ఖాళీ సమయాన్ని వినియోగించి, వారు స్వయంగా ఇటుకలు తయారు చేసుకుని గ్రామంలో పాఠశాల భవనం నిర్మాణానికి ఉపయోగించుకోవాలని సూచించారు. అడవుల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, అటవీ ప్రాంతంలో చెట్లు నరకకుండా ఉపాధి హామీ పథకం ద్వారా ప్రత్యామ్నాయ జీవనాధారాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ క్రమంలో గ్రామస్తులు చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, వెదురు సాగు వంటి ఉపాధి మార్గాలను ఎంచుకుని స్థిరమైన ఆదాయం పొందవచ్చని ఆయన తెలిపారు. భావి తరతరాల అభివృద్ధికి విద్యే పునాది అని పేర్కొంటూ, గ్రామంలోని పిల్లలు చదువులో ముందుకు సాగేందుకు తల్లిదండ్రులు ప్రోత్సాహం ఇవ్వాలని సూచించారు. చదువుకున్న యువతకు ప్రభుత్వం అందించే స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలను ఉపయోగించుకుని స్వయం ఉపాధిని సాధించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి కలిగిన యువతను ఉపాధి అవకాశాలతో కలిపే బాధ్యతను నేను స్వయంగా తీసుకుంటాను అని కలెక్టర్ అన్నారు. గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రజల



చొరవతో పాటు అధికారుల కృషి కూడా అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి, ఎంపీఓ చెన్నకేశవులు, ఏపీఓ పోరండ్ల రంగా, ఆర్ఐ ప్రసాద్, అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్, ఈసీలు రాజు, తిరుపతయ్య, గ్రామ కార్యదర్శులు నారాయణ, ప్రవీణ్ కుమార్, శంకర్, రాములు తదితర అధికారులు పాల్గొన్నారు.

# యాదవుల ఐక్యత ఘనతగా మారిన ఖమ్మం సన్మానం

**- బోల్ల గంగారావు, జాల పుల్లారావు యాదవ్‌లను ఘనంగా సత్కరించిన గోకుల కృష్ణ సేవా సమితి**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 26:**

వైరా మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా నియమితులైన బోల్ల గంగారావు యాదవ్, అలాగే లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన జాల పుల్లారావు యాదవ్‌ను ఖమ్మం మధురానగర్ కాలనీలో ఘన సన్మానం చేశారు. గోకుల కృష్ణ సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో యాదవ భవనంలో జరిగిన ఈ సన్మాన సభలో యాదవ సంఘ ప్రతినిధులు, సామాజిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సభకు వైరా మార్కెట్ మాజీ చైర్మన్ గుమ్మ రోశయ్యయాదవ్ అధ్యక్షత వహించగా, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్, తెలంగాణ యాదవ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీర్ల వరప్రసాద్ యాదవ్, జిల్లా యాదవ్ సంఘ అధ్యక్షుడు కోడి లింగయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్ యాదవ్, ఉపాధ్యక్షులు రామారావు యాదవ్, మూడుముందుల గంగరాజు యాదవ్, జంగా సత్యనారాయణ యాదవ్, గౌడ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పంది రాజు గౌడ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రసంగించిన నాయకులు యాదవ సమాజం ఐక్యంగా ముందుకు సాగి ప్రతి రంగంలోనూ ప్రతిష్టను చాటుకోవాలని పిలుపునిచ్చారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన బోల్ల గంగారావు యాదవ్, జాల పుల్లారావు యాదవ్‌లను పూలమాలలతో సత్కరించి, శాలువాలు కప్పి ఘనంగా అభినందించారు.నాయకులందరూ సామాజిక సేవలో భాగస్వామ్యమై సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.




## కాంగ్రెస్‌కు ఓటు.. అసెంబ్లీలో రౌడీలకు చోటు

**- బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వెయ్యండి**

**- జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్, బిఆర్ఎస్ సీనియర్ నేత గుండాల కృష్ణ**



**ఖమ్మం అక్టోబర్ 26 ప్రభాతవార్త:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేస్తే రౌడీ లను అసెంబ్లీ కి పంపినట్లవుతుందని, రౌడీ లు ప్రజలను పీడించడం తప్ప వారికి మంచి చేయరని మాజీ మంత్రి పువ్వాడ అజయ్, బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అన్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల లో పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయాన్ని కాంక్షి స్తూ ఆదివారం నియోజక వర్గం లోని పలు డివిజన్లలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో ఓటర్లు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని ప్రకటించి అధికారంలోకి రాగానే ఆ పథకాలను విస్మరించిందని ఆరోపించారు.మహిళకు 2500,పెంక్షన్ 4000,తులం బంగారం ఇస్తామని మభ్యపెట్టిందని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి వారికి సైతం మొండి చేయి చూపించిదనీ విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన పథకాలు మాగంటి గోపినాథ్ చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించారు.

## బుక్కాసత్యనారాయణకు తెలుగు మాతృశ్రీ సేవ జాతీయ పురస్కారం ప్రధానం

**ఖమ్మం కల్చరల్ అక్టోబర్ 26 ప్రభాతవార్త:**



జిల్లా కేంద్ర గ్రంథాలయము లో ఆదివారం ఖమ్మం జాతీయ కవి సమ్మేళనం సభలో జరిగిన తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ మరియు తెలుగు భాష కల్చరల్ అసోసియేషన్ అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సభలో వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ ధనసి ఉషారాణి రచయిత్రి అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షురాలు మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ యు వి రత్నం అంతర్జాతీయ తెలుగు కళరత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో తెలుగు మాతృశ్రీ సేవ జాతీయ పురస్కారం అందజేయడం జరిగింది. ఈ పురస్కారం ఖమ్మం ప్రముఖ కవి రచయిత నంది అవార్డు గ్రహీత సామాజిక సేవకులు డాక్టర్ బుక్కా సత్యనారాయణకు ఆ వేదికపై తెలుగు మాతృశ్రీ సేవ జాతీయ పురస్కారం అవార్డు ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.కవులు, రచయితలు, సామాజికవేత్తలు. సత్యనారాయణకు తెలుగు మాతృశ్రీ సేవా జాతీయ పురస్కారం రావడం, ఎంతో ఆనందదాయకమని ఇంకెన్నో పురస్కారాలు అందుకోవాలని అన్నారు.

## ప్రజల గోస వినిపించని ప్రభుత్వం

**- మంత్రుల మీద నియంత్రణ కోల్పోయిన ప్రభుత్వం**

**- ఖమ్మంలో కాంగ్రెస్ దాడుల సంస్కృతికి నాంది**

**- హామీల అమలుపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలి**

**- విలేకరుల సమావేశంలో బిజెపి జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కో ఇన్చార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి**



**ఖమ్మం అక్టోబర్ 26, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న అస్తవ్యస్త పాలనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే స్వస్తి చెప్పాలని బిజెపి జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కోఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి హితవు పలికారు. మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు ఇకనైనా కళ్లు తెరిచి, రాష్ట్ర ప్రజల ఖిగోసఖిపై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.ఆదివారం ఖమ్మంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ పాలకుల తీరుపై మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పరిపాలన మంత్రాలను అదుపులో ఉంచుకోవాలని, ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు కేవలం కాంట్రాక్టు పనుల కోసమే పదవులు అనుభవిస్తున్నారని, ప్రజలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మంత్రులు అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. కోర్టుల ఆదేశాలను సైతం లెక్కచేయకుండా రేవంత్ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తోందని, మంత్రులపై అజమాయిషీ లేకపోవడం వారి పాలన తీరుకు నిదర్శనమని దుయ్యబట్టారు.తెలంగాణలో ఎక్కడా లేని విధంగా ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ నాయకులు దాడుల సంస్కృతికి నాంది పలికారని విమర్శించారు. సత్తుపల్లి పట్టణంలో బీసీ బంద్ సందర్భంగా బిజెపి కార్యకర్తలపై కాంగ్రెస్ గూండాలు దాడులకు పాల్పడి ప్రశాంత వాతావరణాన్ని అల్లకల్లోలం సృష్టించారని ఆయన ఆరోపించారు. ప్రజల్ని మభ్యపెట్టిన ఆరు గ్యారంటీల అమలు విషయంపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఖిఓట్ చోరీఖి ఆరోపణలను సుధాకర్ రెడ్డి తోసిపుచ్చారు. తాము ఓట్ చోరీ చేసి ఉంటే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది కాదని, బిజెపి అంటే నిబద్ధత అని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో నిర్మాణంలో ఉన్న గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం కేంద్రం రూ. 4,600 కోట్లు, నాగ్‌పూర్‌అమరావతి జాతీయ రహదారి కోసం రూ. 26 వేల కోట్లు కేటాయించిందని, ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా ఏమీ లేనప్పటికీ, స్థానిక నాయకులు ఆ నిధులు తమవే అని చెప్పుకోవడం అజ్ఞానం అన్నారు.ఈ సందర్భంగా వైరా కు చెందిన టీజేఏసీ వైరా మండల అధ్యక్షులు షేక్ పాషా బిజెపి పార్టీలో చేరగా పొంగులేటి సుధాకర్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, నాయకులు ఈవి రమేష్, నున్న రవికుమార్, దొంగల సత్యనారాయణ, రంగా కిరణ్గుత్తా వెంకటేశ్వరరావు, నంబూరి రామలింగేశ్వరరావు, నలగట్టు ప్రవీణ్ కుమార్, నాయుడు రాఘవరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక స్తోమత లేని వృద్ధ మృత దేహానికి అన్నం అంత్యక్రియలు

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 26(ప్రభాతవార్త):**

ఆర్థిక స్తోమత లేని వృద్ధ మృత దేహానికి అన్నం అంత్యక్రియలు నిర్వహించారు. వివరాలలోకి వెళితే నగరంలోని ప్రకాష్ నగర్ దగ్గర జమున అనే 60 సంవత్సరాల వృద్ధురాలు దీర్ఘకాల వ్యాధితో ఇంటి వద్దనే మరణించినది.ఈమెకి ఒక కూతురు కొడుకు ఉన్నారు. భర్త, ఇల్లు, లేదు కూలి నాలి చేసుకొని జీవిస్తూ ఉండేవారు సొంత ఇల్లు లేక కిరాయికున్న వారు ఇంటి వద్ద మృతదేహం వద్దనగా అటువంటి తరుణంలో ఆ బజారు ప్రజలు అన్నం ఫౌండేషన్ కి అంత్యక్రియల నిమిత్తం సమాచారం ఇవ్వగా మృతదేహాన్ని రాత్రిపూట తీసుకొచ్చి అన్నం ఫౌండేషన్ లో డెడ్ బాడీ ఫ్రెజర్ లో పెట్టి ఆదివారం కుటుంబ సభ్యుల సమక్షంలో మృతదేహాన్ని బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు పాటు సిబ్బంది పాల్గొన్నారుఈ సందర్భంగా కుటుంబ సభ్యులు అన్నం ఫౌండేషన్ ని అభినందించినారు.



## పశుసంవర్ధక శాఖ నూతన కమిటీ ఎన్నిక

**ఖమ్మం అక్టోబర్ 26 ప్రభాతవార్త:**



తెలంగాణ నాలుగవ తరగతి పశుసంవర్ధక శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షులు బిక్కు, సహాయ ఎన్నికల అధికారిక మోహన్ వ్యవహరించారు. ఈ కమిటీలు అధ్యక్షులుగా ఇమ్రాన్ ఖాన్, ప్రధాన కార్యదర్శిగా మురళి మోహన్, కోశాధికారిగా గిరి ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కమిటీల మొత్తం 15 మందిని ఎన్నుకున్నారు.

# సీపీఐ సభను విజయవంతం చేయాలి

**-మణుగూరులో సీపీఐ నాయకుల విస్తృత ప్రచారం**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 26:

ఖమ్మంలో డిసెంబర్ 26న జరుగనున్న సీపీఐ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ మణుగూరు మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం సీపీఐ నాయకులు మండలంతో పాటు మణుగూరు మున్సిపాలిటీలోని పలుగ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు ముగింపు అవుతున్న సందర్భంగా ఖమ్మంలో 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు, ఈ సభకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజాతో పాటు వివిధ రాష్ట్రాల నాయకుల నుంచి పెద్ద ఎత్తున నాయకులు,40 దేశాలను ప్రతినిధులు హాజరవుతారని



తెలిపారు. ప్రతి గ్రామంలో సభ విజయవంతం కోసం పని చేయాలని కార్యకర్తలు పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నా లక్ష్మాకుమారి, జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, జంగం మోహన్‌రావు, నిర్మల, సర్వర్, వేర్పుల నరేష్, తోట జీవీ, భిక్షం, రాములు, ఉమర్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల డిప్యూటేషన్లు రద్దు చేయాలి

**-ఎటీఏ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సింగ రవిబాబు**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 26:

విద్యాశాఖ ఆధ్వర్యంలో నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న ఉపాధ్యాయుల డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఎటీఏ) జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సింగ రవిబాబు, మణుగూరు మండల అధ్యక్షులు పూనెం రామకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ప్రధానంగా ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా లేదని, సంవత్సరం మధ్యంలో సర్దుబాటు వలన విద్యార్థుల చదువులపై ప్రభావం పడుతుందని అన్నారు. మణుగూరు ఎంఈవో స్వర్ణజ్యోతికి పలు



డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేసినట్లు ప్రకటనలో వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొమరం సురేష్, పోలేబోయిన అచ్చయ్య, కోరెం శ్రీనివాసరావు, కొమరం నారాయణ స్వామి, మోకాళ్ల విష్ణు, మచ్చ వెంకటేశ్వర్లు, ఇర్పా భుజంగరావు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోసనం వర్కర్ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**- సీఐటీయూ జిల్లా నాయకులు సంత్రపల్లి సాంబశివరావు**



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 26:

మధ్యాహ్నం భోజనం వర్కర్ల పెండింగ్ బిల్లులతో పాటు జీతాలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు సంత్రపల్లి సాంబశివరావు అన్నారు. ఆయన ఆదివారం స్థానిక శ్రామిక భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే మధ్యాహ్నవ భోజనం వర్కర్ల సమస్యలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని అన్నారు. నెలలు గడుస్తున్నప్పటికీ వేతనాలు ఇవ్వకపోగా పెండింగ్ బిల్లులు అంతే ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వారి పెండింగ్ బిల్లులు, వేతనాలు విడుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో శైలజ, డి. రమాదేవి, మునెమ్మ, సరిత, విజయ, కృష్ణవేణి, లలిత, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం కుమ్మరి సంఘం డివిజన్ కమిటీ ఎన్నిక

**- మొల్లమాంబ విగ్రహం ఏర్పాటుకు కమిటీ తీర్మానం**

భద్రాచలం (టౌన్), ప్రభాతవార్త :

పట్టణంలోని కుమ్మర సంఘం డివిజన్ కమిటీ సమావేశం స్టార్ ఫ్లెక్స్ వద్ద ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా నాలుగు అంశాలపై చర్చించడం జరిగింది. రామాయణాన్ని తెలుగులోకి అనువదించిన తొలి తెలుగు కవయత్రి కుమ్మరి మొల్లమాంబ విగ్రహాన్ని దక్షి ణ అయోధ్య అయినటువంటి భద్రాచలంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా కార్తీకమాసం సందర్భంగా వనభోజనాలు, 2026 క్యాలెండర్ ప్రింటింగ్, సంఘానికి రిజిస్ట్రేషన్ చేపించాలని నిర్ణయించారు.

**- కుమ్మరి సంఘం డివిజన్ కమిటీ ఎన్నిక**



ఈ సమావేశంలో కుమ్మరి సంఘం డివిజన్ అధ్యక్షుడుగా విజ్జిగిరి రాజా కిరణ్, ప్రధాన కార్యదర్శిగా ఇందారపు లక్ష్మణ కుమార్, కోశాధికారిగా విజ్జిగిరి రవి తేజ, గౌరవ సలహాదారులుగా గంగాధర వీరయ్య, గౌరవ అధ్యక్షులుగా నిమ్మనగొట్టి రవికుమార్, ఉపాధ్యక్షులుగా గంగాధర సతీష్, రెల్లీ తాతారావు, సహాయ కార్యదర్శులుగా కూనరపు పాపారావు, దారిపల్లి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా కొలిచలం నవీన్, వెలిశాల రాము, కొలిచలం నవీన్, ఆషాఢపు నవీన్, కూనవరపు రామ్ కిషోర్, విజ్జిగిరి రాంబాబు, బొడ్డిపల్లి రాధాకృష్ణ, శ్రీరాముల రాములను ఏకగ్రీవంగా

# సిపిఐ శత జయంతి ముగింపు వేడుకలు విజయవంతం చేయండి

**- రావులపల్లి రవికుమార్**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

సిపిఐ శత జయంతి ముగింపు వేడుకలు ఖమ్మం లో డిసెంబర్ 26 న జరగనున్నాయని, 5 లక్షల మంది జనాభాతో 40 దేశాల ప్రతినిధులు తో జరుగు సిపిఐ బహిరంగ సభ ను జయ ప్రదం చేయాలని కోరుతూసిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ రావులపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం దుమ్ముగూడెం మండలం రామకృష్ణాపురం గ్రామంలో ప్రచార కరపత్రం విడుదల చేశారు.ఇల్లు ఇల్లు కరపత్రం పంచుతూ ఫండ్ క్యాంపియన్ నిర్వహించారు.ఈ సందర్భంగా రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ....100 సంవత్సరాలు ప్రస్థానంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్మించినటువంటి పార్టీ సీపీఐ అని,తెలంగాణ సాయుధ పోరాటం,నడిపి రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ దన్నారు.దున్నేవానికే భూమి నినాదం తో దొరల గడిలను బద్దలు కొట్టి



,పేదవాడికి భూములు పంచిన చరిత్ర సిపిఐ పార్టీది అన్నారు.అధికారం ఉన్నా, లేకున్నా,పేద ప్రజల పక్షాన నిలబడి , వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నదని,కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిసెంబర్ 26వ ఖమ్మం నగరం లో జరుగు భారి బహిరంగ సభకు సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చా రు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బొల్లోజు వేణు సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్, సోముల రామిరెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కురుసం ప్రసాద్, కాటిపోయిన వెంకటేశ్వర్లు, రాచకొండ సురేష్, రామకృష్ణాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.




# మణుగూరు లయన్స్ క్లబ్‌కు ఎక్సలెన్స్ అవార్డు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 26:



మణుగూరు లయన్స్ క్లబ్‌కు ఎక్సలెన్స్ అవార్డు అభించింది. ఇటీవల మెంటల్ హెల్త్ వెల్ బియింగ్ అండ్ వెల్నెస్ వారోత్సవాల్లో భాగంగా మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యంపై అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో ఖమ్మంలో ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన జిల్లా క్యాబినెట్ సెకండ్ మీటింగ్‌లో క్లబ్ జిల్లా గవర్నర్ మదన్మోహన్ రేపాల చేతుల మీదుగా మణుగూరు లయన్స్ క్లబ్‌కు ఎక్స్‌లెన్స్ అవార్డును అందజేసి క్లబ్ అధ్యక్షులు డాక్టర్ మీరా హుస్సేన్, చార్టర్ ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబులను ప్రత్యేకంగా అభినందించారు. మారు మూల ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గంలో అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించి జిల్లాలో అగ్ర భాగాన ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు డాక్టర్ మీరా హుస్సేన్ మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు అన్ని రకాలుగా సహకరిస్తున్న జోన్ ఛైర్‌పర్సన్ ముత్తంశెట్టి నాగేశ్వరరావు, కముజు చంద్రమోహన్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, గాజుల రమేష్‌కుమార్, యం.శ్రీనివాసరావు, చింతపల్లి శ్రీరాములుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఒక్కరు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 26:

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు నిచ్చారు. ఆయన ఆదివారం మణుగూరులోని తెలంగాణ భవన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేసి మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లేందుకు కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉండాలన్నారు. సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలతో మమేకమై కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. తొలుత నాయకులకు, కార్యకర్తలకు పార్టీ ఎజెండా, భవిష్యత్ ప్రణాళికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల గురించి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో .మండల. పట్టణ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్, పోశం నర్సింహారావు, ముత్యం బాబు, వట్టం రాంబాబు, అక్కి నర్సింహారావు, నూకారపు రమేష్, తడికమళ్ల ప్రభుదాసు, బోశెట్టి రవి ప్రసాద్, గుర్రం సృజన్, జక్కం రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ ఓట్ చోరీపై సంతకాల సేకరణ

ఇల్లందు, అక్టోబర్, 26 ప్రభాతవార్త :



కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఓట్ చోరీపై ప్రజలను చైతన్య పరచి అవగాహన కల్పించేలా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు చేపట్టారు. ఆదివారం పట్టణంలోని రెండో వార్డ్ లో పట్టణ అధ్యక్షుడు దొడ్డా డానియల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంతకాల సేకరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం నిరంకుశ పాలన కొనసాగిస్తూ ప్రజా స్వేచ్ఛను హరిస్తుందన్నారు. ఓట్లు లేని వారిని కూడా ఓటు హక్కు ఉన్నట్లుగా చూపించి అధికార పీఠం ఎక్కి పరిపాలన కొనసాగిస్తుందన్నారు. పార్లమెంటులో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ సమగ్ర వివరాలతో బహిర్గతం చేయడం జరిగిందన్నారు. ఓట్ చోరీని వ్యతిరేకిస్తూ మహిళలందరూ సంతకాల సేకరణ కార్యక్రమంలో భారీగా హాజరయ్యారన్నారు. కుల, మత, వర్ణ, వర్గ విభేదాలు లేకుండా దేశ ప్రజలంతా ఒకటేనని రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారన్నారు. కార్యకర్తలు అందరూ ఓట్ చోరీ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునేందుకు కృషి చేయాలి అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి విశేష సేవలందిస్తున్న డేవిడ్ ను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులి సైదులు, మడుగు సాంబమూర్తి, సుదర్శన్ కోరి, ఎండి జాఫర్, శ్రీనివాసరావు, మండల రాము, మేకల శ్యామ్, ఇమామ్, మహమ్మద్ ఇబ్రహీం ,మహబూబ్, రామకృష్ణ, స్వరూప, మల్లేశ్వరి, కమలాకర్, సలీం, యాకూబ్ ,సైదులు ,నాగరాజు ,శంకర్, సత్యనారాయణ, శ్రీనివాస్, పద్మ, రమేష్, గణేష్, వెంకన్న, వెంకటేశ్వర్లు, సునీల్, ప్రదీప్, సంపత్, పద్మ ,గిరి, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ట్రైనర్ దరఖాస్తులకు ఆహ్వానం..

ఇల్లందు అర్బన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :



సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిరుద్యోగ మహిళలకుఉచిత వృత్తి శిక్షణ కోర్సులు నేర్పించుటకు అవసరమైన ట్రైనర్స్ నియామకం కోసం దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఇల్లందు ఏరియా జిఎం కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ, సింగరేణి ఇల్లందు సేవా సమితి ఆధ్వర్యంలో 202526 సంవత్సరముగాను టైలరింగ్, మగ్గం, బ్యూటిషన్ మరియు ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులకు ఉచిత వృత్తి శిక్షణ కోర్సులు నేర్పించు (ఫ్యాకల్టీ) కి తేది. 28.10.2025 (మంగళ వ్వారం) మధ్యాహ్నం 03:00 గంటలకు సేవా సమితి కార్యాలయంలో ఇంటర్వ్యూ పద్ధతిలో ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అర్హులు వారి వద్ద ఉన్న అర్హత పత్రాలు అనుభవ పత్రాలను వెంట తీసుకొని ఇంటర్వ్యూ నిర్వహించే ప్రాంతానికి నిర్ణీత సమయానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. కోర్సులకు సంభందిచిన అనుభవ సర్టిఫికేట్, వారి రికార్డులను తీసుకొనిరావలనీ సూచించారు.

# గంజాయి రవాణా నిందితుడిపై పీడీయాక్ట్

**- ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్**

ఇల్లందు, అక్టోబర్ 26 ప్రభాతవార్త :




ప్రభుత్వ నిషేధిత గంజాయి రవాణా నిందితుడిపై పీడీ యాక్ట్ కేసును నమోదు చేసినట్లు ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ తెలిపారు. ఆదివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఇల్లందు డీఎస్పి చంద్రభాను ఆదేశాల మేరకు నిందితుడు సపావత్తు వెంకన్న ను పీడీ యాక్ట్ ఉత్తర్వులతో సహ చర్లపల్లి జైలు సిబ్బందికి అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహబూబాద్ జిల్లా కేసముద్రం మండలం కాశీరామ్ తండాకు చెందిన సపావత్ వెంకన్న పై ఇల్లందు, భద్రాచలం, హైదరాబాదులోని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదయ్యా యి అన్నారు. గంజాయి రవాణాతో అక్రమార్జన అర్జిస్తూ యువకుల జీవితాలను నాశనం చేస్తున్నాడన్నారు. ఇలాంటి నేరస్తుల వల్ల ఎంతోమంది యువత మత్తుకు బానిసల వుతున్నారన్నారు. గంజాయి నిర్మూలన కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చైతన్య0, డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఎవరైనా గంజాయి రవాణా చేసినా, సేవించిన, క్రయవిక్రయాలు జరిపిన వారిపై పీడీయాక్ట్ కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

# మెగా జాబ్ మేళా విజయవంతం పట్ల నిరుద్యోగుల హర్షం

ఇల్లందు అర్బన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:



నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా మెగా జాబ్ మేళాల నిర్వహణకు సంపూర్ణ సహకారం అందిస్తోంది. అందులో భాగంగా ఈ నెల 25వ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో సింగరేణి సౌజన్యంతో మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు ఇల్లందు ఏరియా జిఎం కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం జి.యం మాట్లాడుతూ జాబ్ మేళాకు వచ్చేవారు పేరు నమోదు చేసుకోవడం కోసం ఒక క్యూఆర్ కోడ్ ను కూడా రూపొందించి పోస్టర్లలో, వాట్సాప్ గ్రూపుల్లో తెలిపారు. హైదరాబాద్ లోని పలు ప్రైవేటు కంపెనీల వారిని సంప్రదించి వారికి కావలసిన మానవ వనరుల వివరాలను తెలుసుకొని సమాచారం ఇవ్వగా, ఈ జాబ్ మేళాకు 200 కంపెనీలను సంప్రదించి జాబ్ మేళాలో వారి స్టాల్స్ ఏర్పాటు చేసుకొని ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. ఏడో తరగతి మొదలు డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు అలాగే డిప్లమా, ఇంజనీరింగ్ వంటి విద్యను అభ్యసించిన వారికి కూడా తగిన ఉద్యోగం కల్పించడానికి ఈ జాబ్ మేళాలోఅవకాశం కల్పిస్తున్నారు. ఈ కంపెనీల వారు తమ తమ కంపెనీలో గల ఉద్యోగ అవకాశాలను ప్రాంగణంలో ప్రకటించారు. ఈ ఇంటర్వ్యూలో 21 వేల మంది నిరుద్యోగులు పాల్గొన్నారు వారిలో 4 వేల 500 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందుకోవడం పట్ల నిరుద్యోగులు తమ సంతోషం ప్రకటిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచనతో రాష్ట్ర పరిశ్రమల శాఖ మరియు ఇతర శాఖల నిర్వహణలో సింగరేణి సౌజన్యంతో తమ గ్రామాల వద్దనే జాబ్ మేళా కార్యక్రమాలు నిర్వహించటం తమకు ఎంతో సౌకర్యంగా ఉందని, పైసా ఖర్చు లేకుండా ఉద్యోగ అవకాశాలు పొందగలుగుతున్నామని నిరుద్యోగులు తమ ఆనందం ప్రకటిస్తున్నారు. జాబ్ మేళాకు హాజరుతున్న వారికి అనేక సౌకర్యాలను సింగరేణి సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్నారు. మంచినీటితో పాటు వారికి లంచ్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఈ జాబ్ మేళా కార్యక్రమాల నిర్వహణలో చాలా చురుకుగా వ్యవహరిస్తున్నారు. సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా జాబ్ మేళా కార్యక్రమాలకు సహకారం అందించాలని ఆయన సూచించారు. సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువత కోసమే కాకుండా ఇతరుల కోసం కూడా మరిన్ని జాబ్ మేళా కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని, నిరుద్యోగులకు వారి విద్యార్హతలకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా సహకరిస్తున్నామని సింగరేణి ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ తెలియజేశారు. సింగరేణి ప్రాంతంలో దాదాపు అన్ని ఏరియాలలో కూడా ఈ జాబ్ మేళాలను నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. మొత్తం మీద ఈ జాబ్ మేళా కార్యక్రమాల నిర్వహణ తెలంగాణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఒక వరంగా మారిందని చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలోయస్. ఓ. టూ జి. యం. రామస్వామి, డీజియం పర్సనల్ అజీర తుకారాం, డీజియం(సివిల్) రవికుమార్, డీజియం(యఫ్ ఏ) మధు బాబు, సర్వే అధికారి రామమూర్తి, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, మేనేజర్ ఐ.టి ఆర్ సుదాకర్, పి.ఆర్.ఓ. శ్రీకాంత్, సీనియర్ పర్సనల్ అధికారి వి.అజయ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.






ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్పులు వెంటనే విడుదల చేయాలి

**- పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్**

ఇల్లందు, అక్టోబర్, 26 ప్రభాతవార్త :




పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్పులను వెంటనే విడుదల చేయాలని, పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పీఎంహెచ్ హాస్టల్లో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు అందాల్సి న స్కాలర్ షిప్పులు, ఫీజు రియంబర్స్ మెంట్ నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్నాయన్నారు. విద్యారంగానికి విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలన్నారు. గురుకులంలో నాణ్యమైన ఆహారం లేకుండా పోయిందన్నారు. సంక్షేమ హాస్టల్స్, ప్రభుత్వ విద్యా సంస్థలు సమస్యలకు నిలయంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం తెలియజేశారు. సమస్య తెలిసినప్పుడే తూతూ మంత్రంగా అధికారులు హడావుడిగా వచ్చి వెళ్తున్నారన్నారు. నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలన్నారు. ఇల్లందులో చదువుకున్న యువత ఉన్నారని, వారికి వెంటనే ఉపాధి కల్పించే మార్గాలు ప్రభుత్వం చేపట్టాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్ర 4వ మహాసభలను వనపర్తి జిల్లా కేంద్రంలో ఈ నెల 28,29,30 తేదీలలో నిర్వహిస్తున్నారన్నారు. సభకు అన్ని వర్గాల ప్రజలు తమ సంపూర్ణ సహకారం అందజేసి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాను ప్రసాద్, సాయికుమార్, ప్రశాంత్, అరవింద్, మహేష్, నవీన్, కార్తీక్ పాల్గొన్నారు.

# మొక్కజొన్న కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకురాలు అరుణ**

ఇల్లందు రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త :



మొక్కజొన్న కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని సిపిఐ ఎ్నఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొమారారం, మర్రిగూడెం, పోలారం, మాణిక్యరం, ముత్తారపు కట్ట, రొంపేడు తదితర గ్రామాల్లో పర్యటించి అధిక వర్షాలకు దెబ్బతిని మొలకెత్తి రంగు మారిన మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు చివరి దశలో తుఫాను కారణంగా దెబ్బ తినడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. తడిసి ముక్కిన రంగు మారిన మొక్కజొన్న పంటలను ప్రభుత్వం మద్దతు ధర రూ 2400కు కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మొక్కజొన్నతో పాటు అన్ని రకాల పంటలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రవేట్ వ్యాపారులు, దళారుల చేతిలో రైతులు మోసానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్ర రాఘవులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చేయండి

### కొకికపోగు కాంతారావు పిలుపును

*దమ్మపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త:*

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై దాడికి నిరసనగా నవంబర్ 1న హైదరాబాద్‌లో లక్షలాది మందితో చేపట్టిన నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ స్టేట్ సెక్రెటరీ కొలికపోగు



కాంతారావు మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం దమ్మపేటలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో కొలికపోగు కాంతారావు మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయిపై జరిగిన దాడి రాజ్యాంగం పైన, న్యాయవ్యవస్థ పైన, దళితుల ఆత్మగౌరవ అస్తిత్వం పైన జరిగిందని భావిస్తూ మండలం నుండి భారీ సంఖ్యలో చలో హైదరాబాద్ విజయవంతం చేయలని అన్నారు. దళిత వర్గాలు, రాజ్యాంగం పట్ల గౌరవం ఉన్న ప్రతి ఒక్కరు పూర్తి సమయం కేటాయించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు కొలికపోగు అశోక్ కుమార్, కొలికపోగు ముసలయ్య, రవి, రావూరు వీరయ్య, రాయల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ నాయకుల నివాళి

### పార్టీ జెండా ఆవిష్కరణ

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త:*

అశ్వరావుపేట బిఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీ జండా ఆవిష్కరణ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలంగాణ తల్లికి పూలమాల వేసి జైజై తెలంగాణ నినాదాలతో బిఆర్ఎస్ కేంద్ర పార్టీ ఆదేశాలతో భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, నియోజకవర్గ



ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరావు ఆదేశాను సారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిపారు. రానున్న రోజుల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల తరుణంలో గ్రామ గ్రామన బిఆర్ఎస్ పార్టీ విజయవంతం కోసం శక్తివంచన లేకుండా కృషిచేసి గులాబీ జెండా ఎగరవేయాలని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలన వ్యవస్థలు నిద్రపోతున్నామని వీటిని పారాదోలాలి అని కోరారు. ఇట్టి ప్రభుత్వాలు ఎన్ని వచ్చిన శిఖరంల నిలబడే ప్రభుత్వం గులాబీ ప్రభుత్వం అని తెలంగాణ ప్రజలు ప్రతియొక్క పల్లె ప్రజాణికం తెలుసుకున్నారు అని అన్నారు. ఇక స్థానిక సంస్థల ఎన్నికల ఆయుధంతొ గట్టిగా బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అద్యక్షులు సత్యవరపు సంపూర్ణ, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు, మాజీ వైస్ ఎంపీపీ చిట్టూరి ఫణీంద్ర, వగ్గెల పూజ, మందపాటి రాజమోహన్ రెడ్డి, జజ్జూరపు శ్రీరామ్మూర్తి, జ్యోత్స్న భాయ్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ బల్లల కోసం నగదు వితరణ

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త:*

స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో స్టీల్ బల్లల నిమిత్తం అశ్వారావుపేట వాసవిక్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ మాజీ ప్రెసిడెంట్



జల్లిపల్లి దేవరాజ్ నగదు వితరణ చేశారు. ఆదివారం స్థానిక దేవస్థాన ప్రాంగణంలో దేవస్థాన అద్యక్షులు ముత్తా సుమాకర్‌కి బల్లల నిమత్తం దేవరాజ్ రూ.10వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ప్రెసిడెంట్ సత్యవరపు బాలగంగాధర్, భోగవల్లి రాంబాబు, దూబగుంట్ల శ్రీను, జల్లిపల్లి ఖాదర్‌బాబు, సమయమంతుల సత్యనారాయణ, గుడివాడ సతీష్, కంచర్ల కిరణ్, కాకి రాము, శీమకుర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంకు కంద్రికగూడెం వాసుల పాదయాత్ర

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త:*

భద్రాచలం శ్రీ సీతారామచంద్రుల దేవాలయాన్ని దర్శించుకునేందుకు



కంద్రికగూడెం రామభక్తులు చేపట్టిన పాదయాత్ర ఆదివారం అశ్వారావుపేటకు చేరుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని కంద్రికగూడెం గ్రామానికి చెందిన దాదాపు 150 మంది రామ భక్తులు రాములోరి దర్శనానికి పాదయాత్రగా బయలుదేరారు. పేటకు చేరుకున్న వీరికి స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో రామ భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అద్యక్షులు ముత్తా సుమాకర్, ఇతర కమిటి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం పురస్కారం అందుకున్న ఆలపాటి

*దమ్మపేట రూరల్ అక్టోబర్ 25 ప్రభాతవార్త :*

దమ్మపేట మండలం అల్లిపల్లి గ్రామానికి చెందిన ఆయిల్ ఫెడ్ అడ్వైజరి కమిటీ సభ్యుడు, పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ కు రైతు నేస్తం, ముప్పారపు ఫౌండేషన్ సంయుక్తంగా రైతు నేస్తం పురస్కారానికి ఎంపిక చేసిన పాటకులకు విధితమే. ఈ పురస్కారాన్ని ఆదివారం హైదరాబాద్ స్వర్ణ భారతి ట్రస్ట్ భవన్ లో నిర్వహించారు. అవార్డు ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై ఆలపాటికి రైతు నేస్తం పురస్కారాన్ని అందించారు. పురస్కారాన్ని అందుకున్న ఆలపాటి సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో రైతులు, ఆలపాటి అభిమానులు హైదరాబాద్ తరలి వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.






## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త:*

స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం మండలంలో పర్యటించారు. పలు గ్రామాల్లో పర్యటించిన జారె ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను పరిశీలించి వాటి పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని లబ్దిదారులకు సూచించారు. అదే విధంగా మండలంలోని ఉసిర్లగూడెం, వినాయకపురం గ్రామాలలో జరిగిన శుభకార్యక్రమాల్లో పాల్గొన్నారు. అక్కడ నుండి ఎపిలోని కామయ్యపాలెంలో వీరంకి ప్రసాద్ దశదిన కార్యక్రమంలో జారె పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం



పట్టణంలోని దొంతికుంటలో గల నూకాలమ్మ అమ్మవారి దేవాలయాన్ని దర్శించుకొన్న జారె అమ్మవారికి పూజలు చేశారు. ఆలయ పున:నిర్మాణం, ప్రాంగణ అభివృద్ధి విషయాలపై ఆలయ కమిటి సభ్యులతో చర్చించారు. ఈ పర్యటనలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల శ్రేయస్సే లక్ష్యం..

*ఇల్లందు టౌన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:*

కార్మికుల శ్రేయస్సే ఐఎన్టియుసి 327 యూనియన్ లక్ష్యం అని ఆ సంఘ నాయకులు తెలిపారు. ఇల్లందు సబ్ డివిజన్ కార్యాల యంలో ఆదివారం యూనియన్ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక దశా బ్దాలుగా కార్మికుల హక్కుల సాధన కోసం కృషి చేస్తున్నా మన్నారు. రానున్న కాలంలో కూడా



కార్మికుల పక్షాన నిలబడతామన్నారు. అంతకు ముందు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్రావు, అసిస్టెంట్ లైన్మెన్ రాజశేఖర్, స్పాట్ బిల్డర్స్ కిరణ్, కుమార్, జానీ, వీఆర్వో దేవ్ సింగ్ తదితరులు ఉన్నారు.

## శతాబ్ది ఉత్సవాలకు భారీగా తరలిరండి

*ఇల్లందు అర్బన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :*

సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలకు నియోజకవర్గంలో భారీగా తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్ అన్నారు. ఆదివారం ఇల్లందు మండలంలోని 21 ఏరియాలో గడప గడపకు సిపిఐ కార్యక్రమంలో ప్రచారాన్ని విస్తృతం చేసి, విరాళాల సేకర కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్ మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ పేద గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభకు మండలం నుండి భారీ సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బంధం నాగయ్య, మండల పట్టణ కార్యదర్శులు బొప్పిశెట్టి సత్యనారాయణ, బాస శ్రీనివాస్, గుడిపల్లి భాస్కర్, మంచాల వెంకటేశ్వర్లు గుగులోత్ కృష్ణ, వడ్ల శీను,బసి పాక రవి, రాందాస్, తాండ్ర లక్ష్మీనారాయణ, ఆలెం రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# వైరా లో బిఆర్ఎస్ పార్టీ చెక్కుచెదరదు

### అందరూ కలిసికట్టుగా ఉండాలి

### పనిచేయాలి కట్టా కృష్ణార్జున రావు

అక్టోబర్ 26 వైరా (ప్రభాత వార్త)



వైరా బి ఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం వైరా పట్టణ పార్టీ అధ్యక్షులు మద్దెల రవిఅధ్యక్షతన స్థానిక శ్రీనికేతన్ స్కూల్ ఆవరణం లో ఆదివారం నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు మద్దెల రవి అధ్యక్షతన జరిగిన విస్తృత సాయి పార్టీ సమావేశంలో దిశా కమిటీ మాజీ అధ్యక్షులు కట్టా కృష్ణార్జున రావు, మండలపార్టీఅధ్యక్షులుబాణాలవెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ విశ్వేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీ వైరా లో చెక్కుచెదరదని రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేసే ప్రతి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగాపనిచేయాలని వక్తలుసూచించారు. రిజర్వేషన్లు ఎలా ఉన్నా గెలుపే లక్ష్యంగా అందరూ కృషి చేసి పార్టీని నిలబెట్టాలని అన్నారు. ప్రతి కార్యకర్తకు బి ఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడద్దని కొంతమంది నాయకులు పార్టీని వీడిన వచ్చే నష్టమేమీ లేదని ఈ సందర్భంగా తెలిపారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పార్టీ పాలనను రెండు సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పాలనను ప్రజలు గమనిస్తున్నారని కాంగ్రెస్ పార్టీపై భ్రమలు తొలగిపోతున్నాయని ఇచ్చిన హామీలు రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారన్నారు. రెండు సంవత్సరాలు కాలంగా రాష్ట్రంలో ఒక్క పెట్టుబడి రాలేదని అదేవిధంగా ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని ఈ సందర్భంగా తెలిపారు. బి.ఆర్.ఎస్ పార్టీ జీవనది లాంటిది ,అది ఎప్పటికీ ఎండిపోవడం జరగదు. నీళ్ల ఎప్పుడూ పారుతూనే ఉంటాయని అన్నారు. రాబోయే కాలంలో పార్టీ అనుసరించవలసిన పద్ధతులు పార్టీ కార్యక్రమాల గురించి వివరించారు. అందరు కలిసికట్టుగా పనిచేయాలనివారుసూచించారు పార్టీ సమావేశంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దారెల్లి పవిత్ర కుమారి, ఏదునూరి శ్రీనివాసరావు, మిట్టపల్లి సత్యంబాబు, నూకల శ్రీనివాసరావు, రంగ సత్యనారాయణ, పుప్పాల అనంతరామయ్య, మాదినేని ప్రసాద్, యలదండి రోశయ్య, తన్నీరు నాగేశ్వరరావు, పుప్పాల అనంతరామయ్య,పోశం శ్యామ్, మనోహర్, ఆదూరి బాబు, ఆదూరి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## సీఐగా బాధ్యతలు స్వీకరించిన సాగర్

కారేపల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త



కారేపల్లి రూరల్ సీఐగా సునావత్ సాగర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం పనిచేస్తున్న తిరుపతి రెడ్డి ఐజి ఆఫీసుకు బదిలీ అయ్యారు. గత రెండు సంవత్సరాల ఐదు నెలలుగా పనిచేసిన సీఐ విధుల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించి మండల ప్రజల మన్ననలు పొందారు.ఎన్నో కేసుల పరిష్కారంలో సమయస్ఫూర్తిగా వ్యవహరించి బాధితులకు న్యాయం చేయగలిగారు. దసరా ఉత్సవాల సందర్భంగా కోట మైసమ్మ జాతర వద్ద శాంతి భద్రతల పరిరక్షణలో సీఐ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టిన చర్యలు పలువురు ప్రశంసలను అందుకున్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులను తొలగిస్తే ఆందోళన చేపడుతాం

### అఖిలపక్ష నిర్వాసితుల కమిటీ

కారేపల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అనుబంధ సంస్థ డోలమైట్ మైన్ నందు భూములు కోల్పోయిన భూ నిర్వాసితులు కాంట్రాక్ట్ కార్మికులు గా పనిచేస్తుంటే వారిని తొలగించాలని యాజమాన్యం ప్రయత్నిస్తే ఆందోళన చేపడుతామని అఖిలపక్ష కమిటీ అన్నారు. సింగరేణి మండలం మాదారం గ్రామ పరిసరాలకు చెందిన అనేకమంది భూ నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు కల్పించకపోతే సొసైటీలుగా ఏర్పడినట్లు పలువురు తెలిపారు. భూములు కోల్పోయి ఇబ్బందులు పడుతుంటే సొసైటీ ద్వారా పలువురికి కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. అయితే ఇటీవల సొసైటీ ప్రెసిడెంట్ సెక్రటరీని సంప్రదించకుండానే యాజమాన్యం నిర్వాసిత కాంట్రాక్ట్ కార్మికులను తొలగించాలని యాజమాన్యం కుటిలయత్నం చేస్తున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఒకవైపు భూములు కోల్పోయి మరొకవైపు ప్రత్యామ్నాయం చూపుతామని యాజమాన్యం తెలిపి ఇప్పుడేమో కార్మికులను తొలగించే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసం అని బాధితులు అంటున్నారు. సుమారు వివిధ గ్రామాల నుండి 900 ఎకరాలకు పైగా భూమిని 250 మంది రైతుల వద్ద నుండి సేకరించారు. ఉద్యోగాలు ఇస్తామని యాజమాన్యం మాట మార్చడంతో నిర్వాసితులు ఆందోళన చేసిన ఫలితంగా దశలవారీగా కొంతమందికి ఉపాధి అవకాశం కల్పించారు. ఉద్యోగాలు లభించని నిర్వాసితులకు సొసైటీల ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా రోజువారి వేతనంతో కాంట్రాక్ట్ పనులు నిర్వాసితులు చేస్తున్నారు. అర్ధాంతరంగా భూ నిర్వాసిత కాంట్రాక్ట్ కార్మికులను తొలగించే చర్యలు యాజమాన్యం చేపడితే అఖిలపక్ష కమిటీ ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతుందని బాధిత నిర్వాసితులు తెలుపుతున్నారు.

## సంక్షేమ హాస్టల్ సమస్యల పరిష్కరించాలి.

### పెండింగ్లో ఉన్న బిల్లులను విడుదల చేయాలి



కారేపల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త

సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని పి డి ఎస్ యు మండల కార్యదర్శి సంజయ్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో గల ఆదర్శ పాఠశాల హాస్టల్లో ఆదివారం పి డి ఎస్ యు బృందం సందర్శించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలలు కావస్తున్న సంక్షేమ హాస్టల్ కు సరైన వసతులు కల్పించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం ఏమి పట్టించుకోకుండా నిరక్ష్యంగా వ్యవహరిస్తుంది పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల లేదని తెలిపారు. అదేవిధంగా వివిధ హాస్టల్లో పెండింగ్ లో ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయలేదని సమయపాలన పాటించని వార్డెన్స్ పై చర్యలు తీసుకోవాలన్నారు ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక వసతులు కల్పించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ నాయకులు. లోకేష్ జీవన్ సాయి పాల్గొన్నారు.

# వైరా ఆత్మ కమిటీ చైర్మన్ గా మట్టూరి



వైరా అక్టోబర్ 26 (ప్రభాతవార్త)

వైరా నియోజకవర్గ స్థాయి రైతుల సాంకేతిక సలహా కమిటీ (ఆత్మ) చైర్మన్ గా మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మట్టూరి వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచనలతో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నియమించారు. ఏడీఏ నుంచి అధికారికంగా ఆదేశాలు రావడంతో కాంగ్రెస్ నాయకుడైన మట్టూరి వీరయ్య కుమారుడు వెంకటేశ్వరరావు తో పాటు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన నాయకులు శీలం చంద్రశేఖర్, అల్లాడి నరసింహారావు, మల్లంపాటి చందర్రావు, గుండ్ల జగన్నాథం, భూక్య పద్మ, నున్న రాజేశ్వరి, తంబళ్ల అమృతరావ్, పాటి నరసయ్య, అజ్మీర్ బాలు నాయక్, ధనసరిసుమలత, వాసిరెడ్డి సత్యనారాయణ, గుగులోతు రమణ, పిట్టల గోవిందమ్మ, గోడ విజయ, తలారి విజయ్ కుమారి, కాంపల్లి రాజ్యలక్ష్మి ్మ, సున్నం పగడయ్య, మరీదు నాగేశ్వరరావు, చింతనిప్పు జ్యోతి, లావుడ్య రాజకుమార్, బాదావత్ బద్రు, కోట దేవ దత్తం న ు లన ా ్త న్ , కొండలరావు, ఎ ో త ు ల నరసింహారావు, 25 మంది సభ్యులు ఈరోజు మధ్యాహ్నం మూడు గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణస్వీకారం మహోత్సవానికి శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరవుతారని పార్టీ వర్గాలు తెలియజేశాయి.

## అయ్యప్ప దీక్ష చాలా పవిత్రం

కా రేపల్లి. అక్టోబర్ 26 ప్రభాతవార్త.



అయ్యప్ప దీక్ష చాలా పవిత్రమైనదని,ఈ దీక్ష కాలంలో తప్పనిసరిగా ఒక యోగి వలే 41 రోజులు అయ్యప్ప స్వాములు ఉంటారని గిరిజన నాయకులు అజ్మీరా వీరన్న అన్నారు. ఆదివారం అప్పాయిగూడెం పరిధిలో గల లక్ష్మీ ్మ తిరుపతమ్మ తల్లి దేవస్థానం నందు వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు, గురు స్వాములు భూక్యా రాజేష్ , వాంకుడోత్ చందర్ ఆధ్వర్యంలో సుమారు 35 మంది స్వాములు మాల ధరించి పీఠాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ 41 రోజులపాటు కఠోర దీక్షతో కూడిన అయ్యప్ప మాల ధరించడం ఎంతో పుణ్యమని పేర్కొన్నారు.ఈ దీక్ష సమయంలో నిత్యం స్వామి చింతనలో ఉంటూ.. శరణం అయ్యప్ప అని పఠించడం ద్వారా ఎంతో పుణ్యం వస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలన్నారు.

# అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

వైరా అక్టోబర్ 26 (ప్రభాత వార్త)



వైరా మండలం గన్నవరం గ్రామంలో అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన సిపిఎం పార్టీ వైరా రూరల్ బృందం.ఈ కార్యక్రమంలో బొంతు రాంబాబు పాల్గొనిమాట్లాడుతూ అధిక వర్షాల వలన దెబ్బతిన్న మంటలు కు అట్టిరైతులకు ఎకరానికి నష్టపరిహారం 30000 ఇవ్వాలని కౌలు రైతులకు 60000 రూపాయలు ఇవ్వాలనిరాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ వర్షాలకు ప్రధానంగా పత్తి తీవ్రంగా దెబ్బ తిన్నది మరియు పెసర పంట చేతికి రాలేదు. అధిక వర్షాల వలన వివిధ రకాల పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. కావున రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర సర్వే చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు తోటనాగేశ్వరరావు.తూము సుధాకర్, మరియు జింకల గూడెంశాఖ కార్యదర్శి షేక్ ఖాసిం, పార్టీ సభ్యులు కారు నంచి మల్లయ్య,అంటే దావీదు.యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## తోపుడు బండి ఫౌండేషన్ అధినేతకు మొదటి వార్షికోత్సవం

**కల్లూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**

కల్లూరు మండల పరిధిలోని తోపుడు బండి అధినేత, పేద విద్యార్థులకు తాత, నిత్యం ప్రజా సేవకుడు, సహాయ సహకారాలలో ముందుండే మహోన్నతమైన వ్యక్తి, పేద విద్యార్థులకు, కంప్యూటర్ లు ల్యాబ్ టాప్ లు, సైకిళ్ళు, పుస్తకాలు, హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు దోమలతెరలు, స్పోర్ట్స్ విద్యార్థులకు యూనిఫామ్ లు ఎన్నో ఉచిత పంపిణీ కార్యక్రమాలు నిర్వహించిన,తోపుడు బండి అధినేత సాదిక్ ఆలీ మొదటి వార్షికోత్సవం ఆదివారం తన స్వగృహంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. తోపుడు బండి సాదిక్ ఆలి అనే పుస్తక ఆవిష్కరణను,కపిల రాముకుమార్, కవి హైదరాబాదు వాస్తవాలు ఆవిష్కరించడం జరిగింది. తదుపరి డిటెక్టివ్ నవల రచయిత మధుబాబు, కవి యాకూబ్, బెల్లంకొండ ప్రసన్, అగ్రికల్చర్ అధికారి విజయ్,సాదిక్ ఆలీ ధర్మపత్ని ఉష సాదిక్ ఆలీ, కల్లూరు మండల



కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, భాగం ప్రభాకర్ చౌదరి, తక్కెళ్ళ పాటి దుర్గాప్రసాద్, మూకర విజయరావు, భూక్య శివకుమార్ నాయక్, దయ్యాల కిషోర్ దత్, ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు పసుపులేటి వీరరాఘవయ్య పాల్గొని సుమారు 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో సహాయం పొందిన వివిధ గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొని సాదిక్ ఆలీ చిత్రపటమునకు శ్రద్ధాంజలి ఘటించి పూలాభిషేకం నిర్వహించారు.

## నవంబర్ 4, 5 తేదీలలో మండల స్థాయి క్రీడలు

**కల్లూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**

కల్లూరు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, గుర్తింపు పొందిన పాఠశాలలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు నవంబర్ నెల 4 ,5 తేదీలలో మండల స్థాయి పాఠశాలల ఆటలు పోటీలు కల్లూరులోని ప్రభుత్వ పాఠశాలలో జరుగుతాయని మండల విద్యాశాఖ అధికారి నివేదిత, వ్యాయామ ఉపాధ్యాయులు భీమా వీరరాఘవులు తెలిపారు. 14 సంవత్సరాలు విభాగం వారు ఒకటి ఒకటి 2022 తర్వాత జన్మించిన వారు అర్హులని, అలాగే ఒకటి ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జట్లు



ఎంపిక చేయబడతాయని, కావున మూడో తేదీ కల్లా అన్ని టీములు ఆయా పాఠశాలల నుంచి పేర్లు పంపించాలని వ్యాయామ ఉపాధ్యాయులు నిర్వహకులు బోడ భీమా పసుపులేటి వీరరాఘవయ్య, రాధాకృష్ణ, పద్మ, త్రివేణి, అప్పారావు లు తెలిపారు. పూర్తి వివరాలకు సంబంధిత వ్యాయామ ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని కోరారు.




## విలేఖర్లలపై చేయి చేసుకున్న సీఐ..

**- ఆందోళనకు దిగిన జర్నలిస్టులు..**

**- సర్ది చెప్పిన ఏసిపి..**

**సత్తుపల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త :**

సత్తుపల్లి పట్టణంలోని రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ లో పండగ వాతావరణం లో జరిగిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో జర్నలిస్టులపై సీఐ దురుసుగా ప్రవర్తించిన తీరు పలువురుని ఆశ్చర్యానికి గురిచేసింది.ప్రజలతో మంచి సంబంధాలు నడుపుతూ ఫ్రెండ్లీ పోలీస్ అనే పదానికి వన్నెతెచ్చేలావ్యవహరించాలని ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డిజిపి శివధర్ రెడ్డిపోలీసు వర్గాలకు పదేపదే హితబోధ చేసిన సంగతి తెలిసిందే.. అయితే ఇందుకు పూర్తి విరుద్ధంగా వ్యవహరించారు ఒక సీఐ.. ఆదివారం సత్తుపల్లిలో నిర్వహించిన జాబ్ మేళాలో ఈ సంఘటన చోటుచేసుకుంది.. ఈ సంఘటనపై జర్నలిస్టు సంఘాలు ఆందోళనకు దిగుతున్న సమాచారం అందుకున్న ఏసీపీ రఘు వచ్చి సర్ది చెప్పడంతో గొడవ సద్దుమణిగింది.. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. సత్తుపల్లిలో జాబ్ మేళా నిర్వహించారు.. పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి, శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తదితరులు హాజరయ్యారు .. సభ ముగిసిన తర్వాత స్టాల్స్ పరిశీలించేందుకు వెళుతున్న ప్రజా ప్రతినిధుల వెంట కవరేజీ కోసం జర్నలిస్టులు వెళుతుండగా గేటులో ఉన్న రూరల్ సీఐ ముత్తులింగం మొదట సాక్షి రిపోర్టర్ శ్రీనివాసరావు, తర్వాత జర్నలిస్టు సంఘ రాష్ట్ర నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ ఖాదర్ బాబాను నెట్టేశారు.. జర్నలిస్టులమని చెపుతున్నప్పటికీ ఆలోచించకుండా రెండుసార్లు తోసేయడంతో తోటి జర్నలిస్టులు ఆందోళనకు దిగారు.. పరిస్థితి గమనించిన ఏసీపీ రఘు హుటాహుటిన అక్కడికి చేరుకొని సర్ది చెప్పడంతో ఆందోళన సర్దుమడిగింది.. సిఐ ప్రవర్తన గమనించిన వారంతా ఫ్రెండ్లీ పోలీస్ గా ఉండాలనే డిజిపి హితబోధకు సీఐ తూట్లు పొడిచారనే అభిప్రాయం వ్యక్తం చేశారు.. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు డిజిపి దృష్టికి తీసుకు వెళ్లినట్లు జర్నలిస్టు సంఘ నాయకులు ఎస్కె ఖాదర్ బాబా తెలిపారు.. ఉన్నత స్థాయి దర్యాప్తుకు ఆదేశించాలని ,ఈ విషయాన్ని రాష్ట్ర అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరహతలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామనారాయణ దృష్టికి తీసుకెళ్లటం జరిగిందని తెలిపారు.

## వెలగని సెంట్రల్ లైటింగ్.. పట్టించుకోని యంత్రాంగం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 26:**

జూలూరుపాడు మండల కేంద్రంలోని తల్లాడ, కొత్తగూడెం ప్రధాన రహదారిపై చంద్రుగొండ క్రాస్ రోడ్ నుంచి సాయిబాబా గుడి సమీపం వరకు ఉన్న సెంట్రల్ లైటింగ్ వారం రోజులకు పైగా వెలగడం లేదు. లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సెంటర్ లైటింగ్ వ్యవస్థ ప్రారంభం నుంచి కూడా అస్తవ్యస్తంగా మారింది. నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ఒక్కరోజు దీపాలు వెలిగితే మళ్లీ పది రోజులు దాకా వెలగని పరిస్థితి నెలకొంది. రాత్రి సమయంలో నిత్యం రద్దీగా ఉండే మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ప్రజల సౌకర్యార్థం, ప్రమాదాల నివారణ వంటి పలు అంశాలను పరిగణనలోకి తీసుకొని సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. కానీ సెంట్రల్ లైటింగ్ రోజుల తరబడి వెలగకుండా విద్యుత్ స్తంభాలు మాత్రం రోడ్డు మధ్యలో అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. రాత్రి సమయంలో వాహనాల వెలుతురు తప్పితే, మండల కేంద్రం అంతా చిమ్మ చీకటిగా మారుతుంది. పర్యవేక్షణ చేయాల్సిన సంబంధిత యంత్రాంగం ఎంత మాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి సెంటర్ లైటింగ్ లో అంతరాయాన్ని తొలగించి సమస్యను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రెండు బైక్‌లు ఢీ

**- ముగ్గురి పరిస్థితి విషమం**

**- ఒకరికి తీవ్ర గాయాలు**

**టేకులపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త :**



టేకులపల్లి మండలంలోని దాస్ తండా సమీపంలో ఆదివారం రాత్రి ఎదురెదురుగా రెండు బైక్ లు ఢీకొన్నాయి. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం మండలంలోని మంగళ్ తండా నుంచి వస్తున్నా ద్విచక్ర వాహనం... టేకులపల్లి నుంచి బోడు వైపు వెళ్తున్న మరో ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొట్టడంతో ముగ్గురి పరిస్థితి విషమం.. ఒకరికి



గాయలయ్యాయి. ముగ్గురు రాంపురం చెందిన వ్యక్తులు కేలోత్ లచ్చిరాం, సక్రు, కేలోత్ నరసింహా, మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది. గాయలైన వారిని 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు.టేకులపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: కణితి రాముడు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండల కేంద్ర మైన లక్ష్మీ నగరం పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు.పిలుపు మేరకు పార్టీ కారు గుర్తు గులాబీ జెండాను పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు చేతుల మీదుగా ఎగురవేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోవు స్థానిక ఎన్నికలకు సమర శంఖం పూరించాలని, గ్రామసర్పంచ్ మండల జిల్లా పరిషత్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ గ్రామ మండల కమిటీ సభ్యులు ఈప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేక ప్రజాసమస్యలను పట్టించుకొక గ్రామాల్లో కనీసం వీధి లైట్లు కూడా వెలగని దుస్థితి కి గ్రామపంచాయితిలను ఈప్రభుత్వం భ్రష్టు పట్టించిందని,గత కేసీఆర్ పాలనలో గ్రామ పంచాయతీ లు కళకలాడేవని



తెలంగాణా లోని గ్రామ పంచాయితీలు అభివృద్ధి లో దేశంలోనే ముందు ఉన్నాయని ,ఇప్పుడు వెల బోతున్నాయని,పంచాయితి లకు ఎన్నికలు కూడా నిర్వహించే స్థితిలో ఈ ప్రభుత్వంలేదని మండిపడ్డారు.గ్రామపంచాయితిల పాలన కుంటు పడిందని సమస్యల వలయంలో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఇదే ప్రధాన అస్త్రం గా గ్రామ పంచాయతీల ఎన్నికలకు పార్టీ క్యాడరు సిద్ధం అవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమం లో పార్టీ పిఏసిఎస్ డైరెక్టర్ పిసోడి వెంకటేష్, పార్టీ మండల సీనియర్ నాయకులు తునికి కామేష్,దామెర్ల శ్రీనివాసరావు, యూత్ కమిటి మండల కన్వీనర్,కొ.కన్వీనర్ లంక శివ,వాగే కిట్టు,జిలకర గంగరాజు, పూసం రాజేష్,పాంద్రు రాము,పార్టీ ఎస్సీ సెల్ నాయకులు జంగిటి రాము, పొడకలపల్లి శ్రీను, యనబోయిన కొటేశ్వరావు ,సోయం బాలకృష్ణ

## ప్రజల సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణ

**- భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో నేడు ప్రజావాణి**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**



జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలు జారీ చేశారు. జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు – భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు. కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజలు – భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు. ఇతర సమస్యల పై దరఖాస్తు చేసుకునేవారు కలెక్టరేట్లోని ఇన్వార్డ్ నందు తమ దరఖాస్తులను అందజేసి రసీదు పొందగలరని దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.




## దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

### బిజేపి జిల్లా నాయకులు రేగా సత్యనారాయణ డిమాండ్

*నేలకొండపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:*

ఇటీవల వర్షాల వలన దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని బిజేపి జిల్లా నాయకులు రేగా సత్యనారాయణ డిమాండ్ చేసారు. ఈ నెల 31 వ తేదీన చేపట్టనున్న రన్ ఫర్ యూనిటీ (ఐక్యతా పరుగు) కార్యక్రమంను విజయవవంతం చేయాలని ఆయన పిలుపు



నిచ్చారు.ఆదివారం నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాల వలన దెబ్బతిన్న వరి, ఇతర పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం, కొత్త కొత్తూరు గ్రామంలో జరిగిన సమావేశంలో బిజేపి జిల్లా నాయకులు రేగా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతీ పండుగను దేశ ఐక్యతను బలపరిచే వేదికగా మార్చుకోవాలని ఆయన చెప్పారు. జీఎస్టీ మార్పులను ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. ఈ నెల 31వ తేదీన సర్దార్ వల్లాబాయ్ పటేల్ జయంతి సందర్భంగా జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మండల నాయకులు కళ్యాణం నాగేశ్వరరావు, సయ్యద్ మోహినుద్దీన్ పిటల సూరిబాబు, గెల్లా నాగసాయి, కందరబోయిన గోపి, కొండా హర్ష, తేజావత్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వజ్ర మహలక్ష్మీ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన దయాకర్ రెడ్డి.

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 26( ప్రభాత వార్త)*

వినియోగదారులకు నాణ్యమైన ఇంధనాన్ని అందించి మన్ననలు పొందాలని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు.తిరుమలాయపాలెం మండలంలోని పాతర్లపాడు గ్రామంలో వజ్ర మహాలక్ష్మి ్మ ఫిల్లింగ్ స్టేషన్ పేరుతో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోలు బంకు ను ఆదివారం ఆయన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మకంతో బంకుకి వచ్చిన వినియోగదారుడు దేవుడితో సమానమని,వారికి ఖచ్చితమైన సేవలు అందించి అభిమానాన్ని చూరగొన్నప్పుడే వ్యాపార వృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.లాభసాటిగా వ్యాపారం కొనసాగాలని అభిలాషిస్తూ బంకు నిర్వాహకులు కంకాల వజ్రంకి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి,పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ,మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్,భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి,నాయకులు బత్తుల వెంకట్ నారాయణ,సిరిగద్దె ఉపేందర్,సైఫుద్దీన్,ఫయాజ్, జడల నగేష్,కట్కూరి శ్రీనివాస రెడ్డి,మోరపాక నాగయ్య,సేల్స్ ఆఫీసర్ బొడ్డు బావన,పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు.

*తిరుమలాయపాలెం, అక్టోబరు 26(ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు గ్రామానికి చెందిన దీకొండ కృష్ణకాంత్,లక్షి ్మ మోనిక వివాహం ఆదివారం కేశావాపురం క్రాస్ రోడ్ లోని అనూష గార్డెన్స్ లో అంగరంగవైభవంగా జరిగింది.ఈ వేడుకకు మండల బిఆర్ఎస్ నాయకులు పాల వెంకన్న,జక్కుల యాదగిరి,అనవర్తి కొండల్ లు, అంగిరేకుల రమణరావు,గుజ్జ రామకృష్ణ పార్టీ శ్రేణులతో కలిసి హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆదర్శ దంపతులుగా జీవనం కొనసాగించాలని అభిలాషిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వివాహ మహోత్సవానికి బిఆర్ఎస్ నాయకులు బల్లెం వెంకటరమణ, నర్సయ్య, లింగ సైదులు, రమణ, నాగరాజు గౌడ్, ఈర్ల వెంకన్న,జర్నలిస్టు మేకల నాగరాజు, గోవింద్ వెంకట్, సుందర్, సుధాకర్,కాంగ్రెస్ నాయకులు ఫయాజ్, వెంకట నారాయణ,సిపిఎం నాయకులు అంగిరేకుల నర్సయ్య,బింగి రమేష్,తదితరులు హాజరయ్యారు.



## ఏకగ్రీవంగా ఖమ్మం పట్టణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యవర్గం...

*ఇల్లందు అర్బన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:*

ఖమ్మం పట్టణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా జరిగింది.అధ్యక్షులుగా పారుపల్లి కళ్యాణ్ సాహూ... ప్రధాన కార్యదర్శిగా.జి. పూర్ణచంద్రరావు... కోశాధికారి గా పోలిశెట్టి సతీష్ ఎన్నికయ్యారు. ఈ నూతన కార్యవ్నర్గ 2025..2028 మూడు సంవత్సరాల కాలానికి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. నామినేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఎన్నికలు అనివార్యమని అనుకున్నారు. విత్ డ్రా సమయానికి సీనియర్ కెమిస్టు , పలువురు పోటీదారులను సమావేశపరిచి ఏకగ్రీవం కావడానికి కృషి చేశారు.. దీంతో అధ్యక్షులుగా ఖమ్మం లో పాత బస్టాండ్ సెంటర్లో ఉన్న కమలా మెడికల్ అధినేత పారుపల్లి కళ్యాణ్ సాహూ, ప్రధాన కార్యదర్శిగా వెంకట దుర్గా ఫార్మసిటికల్స్ అధినేత జి .పూర్ణచంద్రరావు, కోశాధికారిగా మయూరి లాడ్జిలో ఉన్న సాయి లక్షి ్మ మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ అధినేత పోలిశెట్టి సతీష్ కుమార్ ను ఎన్నుకున్నారు. కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా గుత్తా అశోక్, ఎం .వెంకట ప్రవీణ్ కుమార్, ఎం నరసింహారావు, ఎస్కె .జాకీర్ హుస్సేన్, జాయింట్ సెక్రటరీలుగా తోటకూరి నవీన్, మహమ్మద్ మినహాజుద్దీన్, ఎండి. షరీఫుద్దీన్, గుమ్మడిపల్లి నాగరాజు లు కాగా ఎగ్జిక్యూటివ్ నెంబర్లు గా చావ హరీష్, డి .రామారావు, రేపాకుల గోపి, వెలిజాల అంజయ్య, ఎం. ప్రవీణ్, జి .రామ్మోహన్ రావు, మొరిశెట్టి ఉపేందర్ రావ్, కొప్పు గణేష్ కుమార్, ధారా రవికుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నికైన ఖమ్మం పట్టణ కార్యవర్గానికి కొత్తగూడెం జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు ఉడుముల తిరుపతిరెడ్డి, కంభం పాటి రవి, ఆరుట్ల లక్ష్మణ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తేలు కుంట్ల రజనీకాంత్, ఇల్లందు యూనిట్ కెమిస్ట్ అని డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి గంధం వెంకటేశ్వర్లు, కోశాధికారి జహీర్ అహ్మద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు, ఇల్లందు కార్యవర్గ సభ్యులు, భద్రాచలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పరిమి సోమ శేఖర్, మణుగూరు అధ్యక్షులు నాగేశ్వరరావు, పాల్వంచ అధ్యక్షులు మెదరమెట్ల శ్రీనివాసరావు, అశ్వరావుపేట అధ్యక్షులు కొనిజర్ల ఉమామహేశ్వరరావు, కొత్తగూడెం అధ్యక్షులు, కార్యదర్శులు అనిల్, ఢిల్లీ వెంకటేశ్వరరావు, సుజాతనగర్ ప్రధాన కార్యదర్శి కూరపాడు గోపాలరావు నూతనంగా ఎంపికైన కార్యవర్గానికి అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు..





## ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిభిరం విజయవంతం

*నేలకొండపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:*

నూతక్కి గంగాధర్ రావు ఫౌండేషన్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం (రావెళ్ళ సత్యనారాయణ భవన్ ) నందు జరిగిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. సియాన్ క్యాన్సర్ క్లినిక్, శ్యామ్ హాస్పిటల్ వారి సహకారంతో ఈ వైద్య శిభిరం నిర్వహించారు. ఈ వైద్య శిభిరంలో అధునాతన వైద్య పరికరాలతో వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిభిరంలో 176 మందికి ఓరల్ స్క్రీనింగ్, పాప్ స్మియర్ పరీక్షల వైద్య సేవలు అందించారు. వీరిలో 68 మంది పురుషులు, 108 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేడియేషన్ ఆంకాలజిస్ట్ వైద్యులు డాక్టర్ టి.రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో ఆరోగ్యకరమైన జీవన విధానం పాటించాలని ఆయన చెప్పారు. గుట్కాలు, పాన్ పరాగ్ లు, ఆల్కహాలు, ధూమపానం జోలికి వెళ్ళవద్దని ఆయన చెప్పారు. వేపుడు కూరలుకు దూరంగా ఉండాలని, ఇంటి ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన చెప్పారు. క్రమశిక్షణాయుతమైన జీవితం గడపాలని, నిత్యం శారీరక శ్రమ చేయాలని డాక్టర్ శ్యామ్ చెప్పారు. ఈ వైద్య శిభిరంలో టెక్నీషియన్లు దయాకర్ గడ్డం, కిరణ్ సింగ్ ,సాయికుమార్ , కే.సుజాత, ఈగ అనిల్ కుమార్, వసుంధర వోకేషనల్ విద్యార్థులు వైద్య సహకారం అందించారు. అలాగే, గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, తానిషా రోగులకు బిపి చెకప్ చేసి వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిభిరంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షులు ఏటుకూరి వెంకట రామారావు, ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కే.వి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు జాయింట్ సెక్రెటరీ చెరువు నరసింహారావు, సభ్యులు షేక్. జమాల్ పాషా, మందడపు శ్రీనివాసరావు, కొంగర నారాయణరావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్ ,భూక్య కృష్ణ, ఎం నరసింహారావు, కోదండ రామారావు, షేక్. అబ్దుల్ రహీం, సామల మల్లికార్జునరావు, కొత్త శేఖర్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ కోశాధికారి దండా రవీందర్, కార్యదర్శి జీవీ రమణ గుప్తా, సభ్యులు నంచర్ల దేవి ప్రసాద్, ఓరుగంటి నారాయణరావు, తెల్లగొర్ల లింగస్వామి, తిరపతయ్య, కోదూరి వెంకటాచారి, మందడి వెంకటేశ్వరరావు, వల్లంచర్ల భాస్కరరావు, భాస్కర్ రెడ్డి, రమేష్ ,సైదులు, లెనిన్ ,ఖాసిం, లక్ష్మయ్య చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# జూలూరుపాడు "కప్పలకుంట చెరువు"..


- అడుగుతోంది.... అభివృద్ధి చేయమని..!
- ఆ తర్వాత కట్టపై నడక నేర్పుతాననంటోంది..!!
- సుందరీకరిస్తే ఆహ్లాదపరుస్తానని మాట ఇస్తోంది..!!!

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 26:





మండల కేంద్రమైన జూలూరుపాడు గ్రామం పక్కనే ఉంటుంది కప్పలకుంట చెరువు...విశాలమైన విస్తీర్ణంలో ఊరి పక్కనే ఉన్న చెరువు ఈనాటిది కాదు. గ్రామం ఏర్పడిన నాటి నుంచి వందేళ్లకు పైగా ఉన్న కప్పలకుంట చెరువుకు ఒ చరిత్ర ఉంది. ఇక్కడే కాదు ఎన్నో ఏళ్ల నుంచి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చెరువులు ప్రజల జీవన విధానంతో ముడిపడి ఉన్నాయి. ఆ రోజుల్లో చెరువుల్లోని నీటినే జనం తాగునీటిగా ఉపయోగించేవారు. వర్షాకాలంలో నీటితో నిండిన చెరువుల నీటిని సాగునీటిగా ఉపయోగించి పంటలు పండించేవారు. ప్రజల జీవన ప్రయాణంలో చెరువులకు ఒ ప్రాధాన్యత ఉంది. ఇప్పటికీ చెరువులపై ఆధారపడి వేల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేస్తున్నారు. ఇటువంటి చెరువులు ఏళ్ల తరబడి ఆదరణకు నోచకోక కళావిహీనంగా మారాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం హయాంలో మిషన్ కాకతీయ అనే పథకాన్ని ప్రవేశ పెట్టడంతో చెరువులకు మహర్దశ కలిగింది. తరాల నాటి చెరువులు కూడా ఒక్కసారిగా కొత్త అందాన్ని సంతరించుకున్నాయి. మళ్లీ కొన్నేళ్లలోనే చెరువులన్నీ నిరుపయోగంగా మారే పరిస్థితి కనిపిస్తోంది. ఇదిలా ఉంటే గ్రామాన్ని ఆనుకుని ఉన్న కప్పలకుంట చెరువు అభివృద్ధికి నోచుకోకపోవడంతో చెరువు కట్టపై నడక కూడా సమస్యగా మారింది. కట్టకు రెండు వైపులా ముళ్ళ చెట్లు ఏపుగా ఎదిగి రోడ్డు మూసుకుపోయింది. వర్షాకాలం కావడంతో భారీ వర్షాలతో చెరువు కట్ట బురదమయమైంది. స్మశానవాటిక కట్ట అవతలి వైపు ఉండటంతో, అంతిమ కార్యక్రమాల నిర్వహణ సమయంలో జనం అవస్థలు పడాల్సి వస్తోంది. పార్థివదేహాలకు సాంప్రదాయ పద్ధతిన కార్యక్రమాలు చేసుకోలేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. స్మశానవాటికతో పాటు రైతుల వ్యవసాయ భూములన్నీ చెరువు కట్టకు అవతలి వైపే ఉన్నాయి. వ్యవసాయ పనుల కోసం నిత్యం రైతులు, రైతు కూలీలు ఆ మార్గాన నడవాల్సిన పరిస్థితి ఉంది. వర్షాకాలం వచ్చిందంటే చాలు ప్రతి ఏటా గ్రామ ప్రజల బాధలు వర్ణనాతీతం. చెరువు కట్టకు రెండు వైపులా ఏపుగా ఎదిగిన ముళ్ళ చెట్లను తొలగించి, కేవలం కిలోమీటర్ మేర రోడ్డును వెడల్పు చేసి సిమెంట్ రోడ్డు నిర్మాణం జరిపితే కప్పలకుంట చెరువు కొత్త అందాలను సంతరించుకుంటుంది. ఆ తర్వాత కట్టపై రోడ్డుకు రెండువైపులా మొక్కలు నాటి పెంచితే పెద్దయిన చెట్లు, కట్టకు రెండు వైపులా పచ్చని పంట పొలాలతో కూడిన వాతావరణం ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగిస్తోంది. స్మశానవాటిక వరకు చెరువు కట్టపై కరెంట్ లైన్ ఏర్పాటు చేసి విద్యుదీకరణ చేస్తే కప్పలకుంట చెరువు కట్ట రోడ్డు సరికొత్త అందాన్ని ఇస్తుంది. దీంతోపాటు కట్టపై రోడ్డు, కరెంటు సౌకర్యవంతంగా ఉంటే ఆహ్లాదకరమైన ఆ దారిలో గ్రామ ప్రజలు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళ వాకింగ్ వంటి వ్యాయామాలు చేసుకోవడానికి ప్రజలకు ఉపయోగకరంగా మారనుంది. ఇంతే కాక ఇదే రోడ్డు వ్యవసాయ పొలాలను కలుపుతూ తల్లాడ, కొత్తగూడెం ప్రధాన బీటీ రోడ్డు వరకు మూడు కిలోమీటర్ల మేర ఉన్న "నడింరోడ్డు"ను బాగు చేస్తే ఆ ప్రాంతం కూడా మరింత అభివృద్ధికి నోచుకుంటుంది. జిల్లా కలెక్టర్ స్పందించి కప్పలకుంట చెరువు కట్ట మీదుగా స్మశానవాటిక వరకు సిమెంట్ రోడ్డు, కరెంటు సౌకర్యం కల్పించి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతో పాటు, సమస్యను తీర్చాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.



# సత్తుపల్లిలో మెగా జాబ్ మేళా విజయవంతం..

- 4,611 మందికి ఉద్యోగ అవకాశాలు...
- జాబ్ మేళాకు హాజరైన ఎమ్మెల్యే, ఎంపీ రఘురాం రెడ్డి..

సత్తుపల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త:





సత్తుపల్లి పట్టణం లోరాణి సెలెబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లో సింగరేణి సంస్థ సహకారం, టాస్క్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా జాబ్ మేళవిజయవంతమైంది. ఈ మెగా జాబ్ మేళా శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఖమ్మం ఎంపీ ఆర్ రఘురాంరెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ మెగా జాబ్ మేళాకు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల నుంచి 14,300 మంది నిరుద్యోగ యువత యువకులు హాజరు కాగా వీరులో 4,611 మంది నిరుద్యోగ యువత యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈ జాబ్ మేళాలో 72 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన యువతకు అక్కడికక్కడే లెటర్స్ కంపెనీ వారు అందించడం జరిగింది. సత్తుపల్లి నియోజకవర్గ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువత యువకులు హాజరవటం విశేషం. ఈ కార్యక్రమంలో సింగరేణి జీఎం ఎం సాలెం రాజు ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సింగరేణి జేవిఆర్, కిష్టారం, ప్రాజెక్టు అధికారులు ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, ఎం.వి నరసింహారావు, కల్లూరు ఏసిపి అనిసెట్ రఘు, ఏజీఎం సివిల్ సిహెచ్ రామకృష్ణ, ఎస్సీ సివిల్ రవికుమార్, మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, గాదె చెన్నారావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ నాయకులు దొడ్డ శ్రీనివాసరావు, కమల్ పాషా, నరుకుల్ల అప్పారావు, పింగళి శామ్యూల్, ప్రభుత్వ శాఖల అధికారులు, 5 మండలాల కాంగ్రెస్ నాయకులు, విద్యార్థిని, విద్యార్థుల తల్లి తండ్రులు, ప్రజలు, స్వచ్ఛంద సేవా సంస్థ లు, లైన్స్ క్లబ్ , సత్తుపల్లి ప్రముఖులు హాజరైన వారిలో ఉన్నారు.

## విద్యుత్ శాఖ అభివృద్ధి పనులకు రూ.43 కోట్లు మంజూరు

- రూ.28 కోట్లతో మధిర పట్టణంలో అంతర్గత విద్యుత్ లైన్ల నిర్మాణం
- ఐదు సబ్‌స్టేషన్‌ల నిర్మాణానికి రూ.15 కోట్లు మంజూరు
- 28న భూమి పూజలు చేయనున్న డిప్యూటీ సీఎం

మధిర అక్టోబర్ 26 ప్రభాతవార్త:



మధిర నియోజకవర్గం లో అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా లక్ష్యంగా చేపడుతున్న అభివృద్ధి పనులకు గాను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రూ.43 కోట్ల నిధులను విడుదల చేశారు. మధిర పట్టణంలో అంతర్గత విద్యుత్ సరఫరా లైన్లో నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదిత అంచనా మేరకు రూ 28 కోట్లను మంజూరు చేశారు. అలాగే ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల గ్రామంలో నూతనంగా నిర్మించనున్న 33/11 కెవి సబ్ స్టేషన్ కు, మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో మరో సబ్ స్టేషన్, బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి లక్ష్మీపురం చిరునోముల గ్రామాలలో సబ్స్టేషన్ల నిర్మాణానికి రూ.15 కోట్లు మంజూరు చేశారు. ఈ మేరకు వైరా సబ్ డివిజన్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు. ఈ సబ్ స్టేషన్ ల నిర్మాణానికి మదిలో నిర్మించ తలపెట్టిన అండర్ గ్రౌండ్ కేబుల్ నిర్మాణానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈనెల 28 మంగళవారం భూమి పూజలు శంకుస్థాపనలు చేయనున్నారని ఈ కార్యక్రమానికి ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి తోపాటు జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందని డి ఈ తెలిపారు.

### - 28న డిప్యూటీ సీఎం పర్యటన

మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈనెల 28న నియోజకవర్గం లో పర్యటించనున్నారు. మధిర ఎరుపాలెం బోనకల్ మండలాల్లో నూతనంగా చేపట్టే సబ్ స్టేషన్ల నిర్మాణానికి అంతర్గత కేబుల్ నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేస్తారు. హైదరాబాదు నుండి నేరుగా ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల గ్రామానికి చేరుకోనున్న ఆయన అక్కడ రూ 3 కోట్ల అంచనా తో చేపట్టనున్న సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేస్తారు. అక్కడి నుండి మధిరకు చేరుకొని పట్టణంలోని జిలుగుమాడు సబ్ స్టేషన్ వద్ద 28 కోట్ల అంచనా తో చేపట్టనున్న అంతర్గత విద్యుత్ లైన్ల నిర్మాణానికి మడుపల్లి సబ్స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేస్తారు. సాయంత్రం 4 గంటల కు బోనకల్ మండలం చిరునోముల గ్రామానికి చేరుకుని అక్కడ బ్రాహ్మణపల్లి లక్ష్మీపురం చిరునోముల గ్రామాలలో నూతనంగా చేపట్టనున్న 33/11 సబ్ స్టేషన్ల నిర్మాణాలకు భూమి పూజ చేస్తారు. పర్యటనలో భాగంగా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో పాటు ఇతర శాఖల అధికారుల తో ఆయన అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.

## ముగిసిన మద్యం దరఖాస్తులు...

- నేడు కొత్తగూడెం క్లబ్‌లో షాపుల కేటాయింపు కోసం డ్రా...

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏ4 మద్యం షాపుల కోసం ఆసక్తి ఉన్నవారి నుండి దరఖాస్తు స్వీకరించారు. దరఖాస్తు చేసుకున్నవారిలో షాపులు కేటాయింపు కోసం ఈ నెల 27వ తేదీన సోమవారం డ్రా ప్రక్రియ జరగనుంది. ఇందుకోసం "కొత్తగూడెం క్లబ్, కొత్తగూడెం" లో ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆధ్వర్యంలో డ్రా ప్రక్రియ నిర్వహించడం జరుగుతుంది. దరఖాస్తుదారులు, ఆథరైజ్ పర్సన్స్ తమ ఎంట్రీ పాస్, ఏదైనా గుర్తింపు కార్డు తో ఉదయం 9 గంటలకు హాజరుకావాలని ఎక్సైజ్ అధికారి జానయ్య తెలిపారు.

# అయ్యప్ప స్వామి దీక్ష..అందరికీ మోక్షదాయకం

## ఓం స్వామియే శరణమయ్యప్ప. .స్మరణ శుభదాయకం. ఆధ్యాత్మికంతో పాటు..ఆరోగ్యానికి మేలు అంటున్న వైద్యులు.

న్యూ_రు,అక్టోబర్ 26, ప్రభాత వార్త :

అయ్యప్ప స్వామి దీక్ష అందరికీ మోక్షదాయకం..ఓం స్వామియే శరణమయ్యప్ప.. స్మరణ శుభదాయకం.మనసారా అయ్యప్ప స్వామిని కొలవడమే దీక్ష పరమార్థం. మండల కాలం దీక్ష పూర్తి చేసిన స్వాములు టెంకాయ అనే దేహంలో ఆత్మ అనే నె య్యి పోసి శబరిమలకు మోసుకు వెళ్లి అయ్యప్ప స్వామికి సమర్పించడం ఈ దీక్ష ప్రత్యేకత.కులమతాలకు అతీతంగా అందరూ ఒకటేనని..దీక్ష పరులంతా సమాన మేనని చాటి చెబుతుంది.ప్రతి దీక్ష పరునిలో అయ్యప్ప స్వామి కొలువై ఉన్నాడని ఉద్బోధిస్తుంది. దీక్ష కాలములోనే కాక ఆ సుగుణాలను జీవితాంతం పాటించాలని చెబుతుంది.రోజులో ఒక్కసారి భోజనం(బిక్ష)..మరోసారి అల్పాహారం..మూడుసా ర్లు చన్నీటి స్నానం..కటిక నేలపై శయనం..వంటి కఠిన నియమాల తోరణం ఈ దీ క్ష..అందుకే ఈ నియమాలను చిరునవ్వుతో ఆచరించే అయ్యప్ప దీక్షపరులు ఎక్క డ కనిపించినా మనసారా మొక్కుతుండటం చూస్తుంటాము.స్వామివారి భక్తి పార వశ్యంలో మునిగి తేలుతున్న దీక్షాపరుల సంఖ్య ఏటేటా పెరుగుతూనే ఉంది. కార్తీ కమాసం ఆరంభానికి ముందే దీక్షపరుల సందడి కనిపిస్తుంది.

శాస్త్రీయంగాను..ఆ రోగ్యానికి ఎంతో మేలు చేకూర్చే ఈదీక్ష ప్రాధాన్యం.దీక్షకు మూడు రోజులు ముందే..శబరిమల అయ్యప్పస్వామి మాల ధరించాలనుకునేవారు మూడు రోజులు ముం దు నుంచే పవిత్రంగా ఉండాలి.దుర అలవాట్లకు స్వస్తి పలకాలి.మద్యం..మాంసా హారాలు స్వీకరించరాదు.గోళ్లు..తల వెంట్రుకలు ముందే కత్తిరించుకోవాలి.దీక్ష స్వీ కరణకు తల్లిదండ్రులు..భార్య అనుమతి తీసుకోవాలి.అయ్యప్ప స్వాములు దీక్ష స్వీకరించే రోజు..మాల ధరించే రోజు భక్తులు పాదరక్షకులు లేకుండా..ఉతికిన బట్టలు ధరించి సమీప ములో ఉన్న అయ్యప్ప స్వామి గుడికి వెళ్ళాలి.నల్ల లుంగీ..నల్లని కండువా..నల్లచో క్కా..తులసి మాలలను వెంట తీసుకువెళ్లాలి.గురుస్వామితో మాల ధరించే ముం దుగానే నుదుటిపై అలంకరణ చేసుకోవాలి.

బ్రహ్మ దేవుడిని చందనముగా..శివుడిని విభూది రూపంలో..విష్ణుమూర్తిని కుంకుమ రూపంలో నుదుటిపై పెట్టుకోవాలి.18 పర్యాయాలు శబరి యాత్రకు వెళ్లి స్వామిని దర్శించుకున్న గురువుతో మాల స్వీక రించాలి.మాల మెడలో వేసేటప్పుడు ఓం స్వామియే శరణం అయ్యప్ప అంటూ స్మ రించాలి. మాల ధరించాక మొదటిసారిగా గురు స్వామికి పాదపూజ చేసుకోవాలి. సమీపములోని గణపతిని..సుబ్రమణ్య



స్వామిని..అమ్మవారి ఆలయాలను దర్శిం చుకోవాలి.మాల ఉన్నంతవరకు స్వాములు పాదరక్షలు ధరించరాదు.మాల ధరించిన స్వాములు మండల దీక్ష స్వీకరించాక.. మాల ధరించిన స్వాములు మండల దీక్ష పూర్తి చేసుకొనేందుకు విడిది సమకూర్చు కోవాలి.ఇంట్లో స్థలం ఉంటే అక్కడే పీఠం పెట్టుకోవచ్చు.లేదంటే స్వాములంతా సా మూహికంగా సన్నిధానం ఏర్పాటు చేసుకోవచ్చు.సన్నిధానంలో ప్రత్యేక పీఠం ఏర్పా టు చేసి దానిపై నూతన దుస్తులు వేసి..బియ్యంపోసి గణపతి..సుబ్రమణ్యస్వామి.. అయ్యప్ప స్వాముల చిత్రపటాలు ప్రతిష్టించాలి.

మండల దీక్ష కోసం సంకల్పం తీసు కొని కలశ స్థాపన చేయాలి.ఒక్కసారి కలశ స్థాపన జరిగిన తర్వాత దీక్ష ముగిసేంత వరకు కదిలించేందుకు వీలుండదు.పీఠంపై దేవతామూర్తుల చిత్రపటాలు ప్రతిష్టించా క అటు..ఇటు కదలించరాదు.దేవతామూర్తుల చిత్రపటాలకు శిరస్సు నుంచి పాదా ల వరకు అలంకరణ చేయాలి.దీపారాధన చేసి స్వామివారికి పూజ ప్రారంభించాలి. ముందుగా గణపతి..సుబ్రమ ణ్యం స్వామిని కొలిచి అయ్యప్ప పూజను కొనసాగిం చాలి.పూజ ముగిశాక హారతి ఇచ్చి తీర్థ ప్రసాదాలు కొనసాగించాలి.అనంతరం మా ల ధరించిన స్వాములు సాష్టాంగ నమస్కారం చేసుకోవాలి.మాల ధరించిన స్వాములంతా చన్నీటితో స్నానం ఆచరించాలి.మాల ధరించిన స్వాములు అంతా చన్నీటి స్నానం ఆచరించాలి.వేకువ జామునే బ్ర హ్మ ముహూర్తంలో స్నానం చేసి సూర్యోదయం లోపే పూజ ముగించాలి.

సాయంత్ర ము సూర్యాస్తమయం తర్వాత మళ్లీ చన్నీటి స్నానం..సంధ్య పూజకు కూర్చోవాలి. దీక్షపరులు స్వయంగా వండుకొని తినాలి.నేటి రోజుల్లో ఇది వీలు కాక పోవడంతో ఇంట్లో మాతృమూర్తో..జీవిత భాగస్వామో..సహచర స్వాములో బిక్ష వండుతున్నా రు.పూర్తిగా సాత్విక ఆహారమే స్వీకరించాలి.సూర్యుడు మధ్యాహ్నం నెత్తి మీదకు వచ్చిన సమయంలోపే బిక్ష చేయాలి.సాయంత్రం పూజ చేశాక అల్పాహారమును స్వీకరించాలి.అల్పాహారం అంటే తక్కువలో కొద్ది మొత్తంలో తీసుకోవాలి.దీక్షపరు డు తమ ఆర్థిక స్తోమత ఆధారంగా స్వాములకు బిక్ష ఏర్పాటు చేయాలి.కన్నె.. కత్తి..గంట స్వాముల్లో దశలు.. మండల దీక్ష అంటే 41



రోజుల కాలం..మరికొందరు స్వాములు 61..108 రోజులు దీక్షను ఆచరిస్తారు.

మొదటిసారి మాల స్వీకరించిన స్వామిని కన్నె స్వామి అని పి లుస్తారు.అయ్యప్ప స్వామికి కన్నె స్వామి అంటే ఎంతో ప్రీతి..అందుకే ప్రతి పూజా కార్యక్రమాలలో కన్నె స్వామికి ప్రాధాన్యం ఇస్తారు.రెండోసారి మాల ధరిస్తే కత్తి స్వా మి..మూడోసారి..గంట స్వామి.. నాలుగవసారి..గదా స్వామి..ఐదవ సారి..పేరు స్వామి..ఆరోవసారి గురు స్వామిగా పిలుస్తారు.కన్నె..కత్తి..గంట స్వాములు శబరి మల యాత్రలో ఇరుముడి దించి ఎత్తే అర్హత ఉండదు.వీరంతా గురు స్వాములు చే తుల మీద గానే ఇరుముడిని దించి..ఎత్తుకోవాలి.అయ్యప్ప స్వాములు క్రమ శిక్షణ.. దీక్ష కాలంలో అయ్యప్ప స్వాములు క్రమశిక్షణతో మెలగాలి.ఎదుటివారితో మర్యాద గా మాట్లాడాలి.తోటి స్వాములతో సఖ్యతగా ఉంటూ గౌరవం ఇచ్చిపుచ్చుకోవాలి. పాద పూజలు చేసుకోవాలి..ఇలాంటి నియమాలతో మనిషిలో క్రమ శిక్షణ పెరుగు తుంది.అహంకారం నశిస్తుంది.

కోటీశ్వరుడైన సరే అయ్యప్ప స్వామి దీక్షలో నేలపై కూర్చొని..తోటి స్వాములతో కలిసి భోజనం చేసి అందరితో కలిసి పూజ చేయాలి. పాదయాత్రగా వెళ్లి అయ్యప్ప స్వామి దర్శించుకోవాలి.అందుకే అయ్యప్ప దీక్షతో భక్తి భావం పెరిగి పది కాలాలపాటు ఆరోగ్యం పదిలంగా ఉంటుంది.అయ్యప్ప స్వామి పడిపూజ..దీక్షపరులతోపాటు భక్తులు అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించి తన భక్తిని చా టుకుంటారు.అరటి కొమ్మలు తీసుకువచ్చి స్వామికి పడి కడతారు.18 గుణాలతో పోలి ఉన్న 18 మంది దేవత మూర్తులను మెట్ల రూపంలో ఉంచి పూజిస్తారు.మాల ధరించిన స్వామి తల్లిదండ్రులను..పంచభూతాలను పూజించి. .దేవతామూర్తుల చి త్రపటాలను ప్రతిష్టిస్తారు. కుటుంబ సభ్యులతో మాల ధరించిన అయ్యప్ప స్వామి సంకల్పం చేసి..గణపతి పూజతో పడిపూజను ఆరంభిస్తారు.గురు స్వామి పడిపూ జ కార్యక్రమం నిర్వహిస్తే..పూజకు వచ్చిన స్వాములంతా భజనలు చేస్తారు.భక్తి పా రవశ్యంతో పేటతుళ్లు ఆడి భక్తిని చాటుకుంటారు.మాల ధరించిన స్వాములు విధి గా అకుపైగా పడిపూజలో పాల్గొనాలని గురుస్వాములు సూచిస్తారు.

అయ్యప్ప దీక్ష ఆరోగ్యానికి ఎంతో మేలు..అయ్యప్ప దీక్ష ఆధ్యాత్మిక భావాలు..పెంపొందించడంతోపాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుస్తుందని వైద్యులు చెబుతున్నారు.చన్నీటి స్నానంతో రోగాలు దూరం అవుతాయని..చెప్పులు లేకుండా నడవడంతో రక్త ప్రసరణ మెరుగవుతుంది.ఏక భు క్తంతో శరీర ఆకృతి మారిపోయి సాత్విక ఆహారంతో రోగాలు దరిచేరవు.ఈదీక్షలో ని ర్వహించే పూజల్లో మామిడితోరణాలు..పసుపు..అరటి కొమ్మలతో పందిళ్లు వేయడ ము ద్వారా మంచి గాలిని పీల్చుకునే అవకాశం ఉంటుంది. నేలపై నిద్రించడంతో వె న్ను నొప్పి లాంటివి దూరమవుతాయి.

నదిస్నానంతో ఆయుష్ పెరుగుతుంది.పంబా నదిలో ఎన్నో వన మూలికలతో కూడిన ప్రవాహంలో స్నానం చేయడం ద్వారా బ్రూ కు టి మధ్య భాగంలో అతి సున్నితమైన కూడిన చల్లదనాన్ని ఇస్తుంది.గంధం సువా స నతో మానసిక ప్రశాంతత లభిస్తుంది.విభూతి యాంటీ బ్యాక్టీరియాగా పనిచేసి రో గ నిరోధక శక్తిని పెంచుతుంది.గురుస్వామితో ఇరుముడి..దీక్ష కాలం ముగిసిన స్వాములు ఆరు పర్యాయాలు శబరిమల యాత్రకు వెళ్లి వ చ్చి న గురుస్వాములతో ఇరుముడి కట్టించుకోవాలి..నల్లని సంచితో ఇరుముడి ఏర్పా టు చేస్తారు.

అందులో మొదటి ముడిని ఇరుముడి అంటారు.ఈ సంచిలో పూజా ద్ర వ్యాలు ఉంచుతారు.ఇదే ఇరుముడిలో దేహంగా భావించే టెంకాయను శుభ్రం చేసి అందులో ఆత్మగా భావించే ఆవు నెయ్యిని పోస్తారు.ఇలా నెయ్యతో నింపిన ఆత్మను ఇరుముడిలో కట్టుకుంటారు.ఇంకో పక్క ఉన్న ఇరుముడిలో తినేందుకు అవసరమై న పదార్థాలు పెట్టుకుంటారు శబరిమల యాత్రకు వెళ్లే స్వాములు..యాత్ర వివరాలు పూర్తిగా తెలిసిన గురుస్వామిలు వెంట వెళ్లాలి.

దీక్షపరులు తమ వెంట ఇరు ముడి తో పాటు ఒక జత దుస్తులు తీసుకువెళ్లాలి.అయ్యప్ప స్వామి శబరిమల యాత్ర.. వివిధ మార్గాలలో కేరళ చేరుకున్న దీక్షాపరులు ముందుగా ఏలిమేరి వెళ్లి ఓవర్ స్వా మిని దర్శించుకొని..అక్కడి నుంచి పంబ చేరుకుంటారు.పంబా నదిలో స్నానం చే సి..అయ్యప్ప స్వామి దర్శనానికి వెళతారు.ఇరుముడితో పాదయాత్రను చేసి బంగా రు మెట్లు(పదునెట్టం బడి)ఎక్కి జ్యోతి స్వరూపడైన అయ్యప్ప స్వామిని దర్శించు కుంటారు.స్వామి దర్శనం అనంతరం తీసుకు వెళ్లిన టెంకాయలో ఆవునెయ్యిని అ య్యప్ప స్వామికి అభిషేకం చేసి దేహంగా భావించే రెండు టెంకాయ చెక్కలను అగ్ని గుండంలో వేసి మనసారా స్వామి స్మరిస్తారు.ఇక అక్కడి నుంచి నూతన జీవితం ఆ రంభించి..దీక్ష కాలంలోని సద్గుణాలతో ముందుకు వెళ్లేందుకు సంకల్పించు కోవాలి.

# కృష్ణారావుకు తెలుగు మాతృశ్రీ వైద్య సేవా పురస్కారం

కామేపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:

తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ,తెలుగు భాషా కల్చరల్ అసోసియే షన్ తిరుపతి కి చెందిన ఐఎస్ఓ గుర్తిం పు పొందిన అంతర్జాతీయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం పట్టణం లో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహిం చిన కార్యక్రమంలో కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసీ ఆఫీస ర్ గా విధులు నిర్వహిస్తున్న కొత్తపల్లి కృష్ణారావు కు తెలుగు మాతృశ్రీ వైద్య సేవా పురస్కారం ను అందజేశారు.జాతీయ స్థాయిలో కవి సమ్మేళనాలలోవైద్య ఆరోగ్య శాఖ లో ఎన్ సి డి,యోగా ప్రాణాయామ ప్రక్రియలలో ఉత్తమ ఫలితా లు సాధించడం ద్వారా ఫార్మసీ ఆఫీసర్



కొత్తపల్లి కృష్ణారావు జాతీయ స్థాయిలో ఈ పురస్కారం అందుకోవడం జరిగింది.రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి,తెలుగు కళా రత్నాలు సాహితీ సంస్థ డైరెక్టర్ డాక్టర్ యు.వి.రత్నం చేతుల మీదుగా కృష్ణారా వు పురస్కారాన్ని అందుకోవడం జరిగిం ది.ఉత్తమ వైద్య సేవా పురస్కారం అం దుకున్న కొత్తపల్లి కృష్ణారావు ను కామేప ల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారు లు డాక్టర్ నెల్లూరి చందన,డాక్టర్ శిరీష, స్టాఫ్ నర్స్ పుష్పలత, హెచ్ ఇ వో వెంక టేశ్వర్లు,సూపర్ వైజర్ రాధాకృష్ణ,సీనియ ర్ అసిస్టెంట్ అనురాధ,సిబ్బంది అభి నందించారు.సేవలను ప్రశంసించారు.మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు,రోగులు హర్షం వ్యక్తం చేశారు.

# రెండు బైక్ లు ఢీ

## ముగ్గురి పరిస్థితి విషమం, ఒకరికి తీవ్ర గాయాలు:

టేకులపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త :

టేకులపల్లి మండలంలోని దాస్ తండా సమీపంలో ఆదివారం రాత్రి ఎదురెదురుగా రెండు బైక్ లు ఢీకొన్నాయి. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం మండలంలోని మంగళ్ తండా నుంచి వస్తున్నా ద్విచక్ర వాహనం... టేకులపల్లి నుంచి బోడు వైపు వెళ్తున్న మరో ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొట్టడంతో ముగ్గురి పరిస్థితి విషమం.. ఒకరికి గాయలయ్యాయి. ముగ్గురు రాంపురం చెందిన వ్యక్తులు కేలోత్ లచ్చిరాం, సక్రు, కేలోత్ నరసింహ, మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది. గాయలైన వారిని 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు.టేకులపల్లి పోలీసులు





సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.